# మంత్రి నారా లోకేశ్ సమక్షంలో మరో రెండు కీలక ఒప్పందాలు..

**ప్రపంచస్థాయి ప్రమాణాలతో యువతకు శిక్షణే లక్ష్యం: నారా లోకేశ్**

ఈ సందరరేగా మంత్రి నారా లోకేశ్ మాట్లాడుతూ... క ృత్రిమ మేధ (ఏఐ)లో ఏపీ యువతను నెం.1గా తీర్చిదిద్దాలన్న ముఖ్యమంత్రి చంద్రబాబునాయుడు ఆలోచనలకు అనుగుణంగా ఈ ఒప్పందాలు జరిగాయని అన్నారు. అధునాతన ఆవిష్కరణలను ముందుకు తీసుకెళ్లడం, అందుకు ఏపీ యువతను సన్నద్ధం చేయడమే తమ లక్ష్యమన్నారు.

పరిశ్రమల డిమాండ్, ప్రమాణాలకు అనుగుణంగా స్కిల్ డెవలప్ మెంట్ పై యూనివర్సిటీ ఆఫ్ ఇన్నోవేషన్ ద ృష్టిసారిస్తుందని చెప్పారు. అధునాతన సాంకేతికత, విద్యను ఏకీక ృతం చేయడానికి ఇనిస్టిట్యూట్ ఆఫ్ ఎమినెన్స్ క ృషి చేస్తుందని చెప్పారు. ఏఐలో అభివ ృద్ధి చెందుతున్న సాంకేతిక, నెక్స్ట్ జనరేషన్ నైపుణ్యాలకు మార్గం సుగమం చేస్తున్నామని మంత్రి లోకేష్ చెప్పారు.

**ఉన్నత విద్య ఆధునీకరణకు టీబీఐతో ఒప్పందం**

ఆంధ్రప్రదేశ్ లో ఉన్నత విద్య వ్యవస్థను ఆధునీకరించేందుకు టోనీ బ్లెయిర్ ఇన్‌స్టిట్యూట్ ఫర్ గ్లోబల్ చేంజ్ (%దీ×%)తో ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వం అవగాహన ఒప్పందం (%మీఖ%)పై సంతకం చేసింది. ప్రపంచస్థాయి ప్రమాణాలకు అనుగుణంగా ఏపీ విద్యార్థులను తీర్చిదిద్దడం ఈ ఒప్పందం ప్రధాన లక్ష్యం. అంతర్జాతీయంగా విద్యావ్యవస్థలో వస్తున్న మార్పులకు అనుగుణంగా ఏపీ ఉన్నత విద్యలో చేయాల్సిన మార్పులపై %దీ×% ప్రభుత్వానికి సలహా ఇస్తుంది.

ముఖ్యంగా యువతకు ఉపాధి అవకాశాలను పెంపొందించే విద్యా విధానాలను గుర్తిస్తుంది. విశ్వవిద్యాలయాలు, పాలిటెక్నిక్ కళాశాలల్లో త ృతీయ విద్య ల్యాండ్ స్కేప్ ను మెరుగుపర్చడానికి క ృషిచేస్తుంది. ఏపీలో సమగ్ర, స్థిరమైన ఆర్థికవ ృద్ధి వేదిక ఏర్పాటుకు అవసరమైన ఆవిష్కరణలను ప్రోత్సహిస్తుంది. ప్రస్తుత వ్యవస్థలో నైపుణ్య అంతరాలను గుర్తించి ప్రపంచవ్యాప్తంగా ఉన్న అత్యుత్తమ విధానాలను అమలుచేసేందుకు ఏపీ ప్రభుత్వంతో టీబీఐ కలసి పనిచేస్తుంది. ఇందుకు అవసరమైన సమగ్ర రోడ్ మ్యాప్ ను అభివ ృద్ధి చేయడంలో సహకరిస్తుంది.

# ఏపీలో ఉచిత బస్సు ప్రయాణంపై కీలక ప్రకటన





**విశాఖపట్నం:** త్వరలో మహిళలకు ఉచిత బస్ సదుపాయం కల్పిస్తామని మంత్రి మండిపల్లి రాంప్రసాద్ రెడ్డి ప్రకటించారు. ప్రజలకు అందుబాటులో ఏపీఎస్ఆర్టీసీ ఎప్పుడు సిద్ధంగా ఉంటుందని వ్యాఖ్యానించారు. ద్వారకా బస్ స్టేషన్‌లో ఏపీఎస్ఆర్టీసీ డోర్ డెలివరీ సర్వీస్‌ను మంత్రి మండిపల్లి రాంప్రసాద్ రెడ్డి ఇవాళ(శుక్రవారం) ప్రారంభించారు.

ఈ సందరరేగా మంత్రి మండిపల్లి రాంప్రసాద్ రెడ్డి మాట్లాడుతూ... కార్గో సర్వీస్‌ను డోర్ డెలివరీ ప్రారంభించటం సంతోషంగా ఉందని చెప్పారు. గ్రామాల నుంచి నగరాలకు అనుసంధనం చేసే ఘనత ఏపీఎస్ఆర్టీసీ సొంతమన్నారు. ప్రజలకు సేవ చేసే సిబ్బంది మరింత చేరువ కావటానికి డోర్ డెలివరీ సేవలు ప్రారంభించినట్లు తెలిపారు. సంస్థలో పని చేసే వారికి మంచి ఫలితాలు అందించేందు ప్రభుత్వం సిద్ధంగా ఉందని అన్నారు.

భారత్ దేశంలో నంబర్ వన్‌గా ఏపీఎస్ఆర్టీసీను నిలబెడతామని చెప్పారు. ముఖ్యమంత్రి ఆదేశాలతో మంచి బస్సులను ప్రయాణికుల కోసం సిద్ధం చేశామన్నారు. కొద్ది రోజుల్లో 500 కొత్త బస్సులను అందుబాటులోకి తీసుకువస్తామన్నారు. ప్రయాణికుల భద్రతకు ఏపీఎస్ఆర్టీసీ ముందు ఉంటుందని అన్నారు. కష్ట నష్టాలు ఉన్న ఏపీఎస్ఆర్టీసీ నడుస్తూనే ప్రజలకు సేవ చేస్తూ ఉంటుందని వివరించారు. జగన్ ప్రభుత్వంలో ఆర్టీసీ భూములు అన్యాక్రాంతం జరిగాయని ఆరోపించారు. ఆక్రమణలకు గురైన ఏపీఎస్ఆర్టీసీ భూములు వెనక్కి తీసుకుంటామని మంత్రి మండిపల్లి రాంప్రసాద్ రెడ్డి స్పష్టం చేశారు.

# ఈ విజన్‌తో ఉజ్వలభవితకు భరోసా!



ఒక కుటుంబ పెద్ద తన ఇంటిని కనిపెడుతూ, ఆ ఇంటిసభ్యుల అవసరాలను తీరుస్తూ, కుటుంబాన్ని ఏ విధంగా నడిపిస్తుంటాడో%--% అదే విధంగా ఈ రోజు ఆంధ్రప్రదేశ్‌ను నారా చంద్రబాబు నాయుడు ముందుకు నడిపిస్తున్నారు. ఎన్నో రంగాల్లో దేశంలోనే ఆదర్శప్రాయంగా నిలుస్తున్నారు. అభివ ృద్ధి పట్ల చంద్రబాబుకు ఉన్న విజన్ అనతికాలంలోనే రాష్ట్రాన్ని ప్రగతిపథంలో దూసుకుపోయేలా చేస్తున్నది.

నిత్యం ప్రజల కోసం, భావితరాల కోసం ఓ యోధుడిలా పని చేయడం చంద్రబాబు విధానం. అయిదేళ్ల పదవి కాలంలో ఏమి చేస్తాంలే అన్నట్టు అప్పటి ముఖ్యమంత్రుల విధానాలు ఉండేవి. కానీ చంద్రబాబు మాత్రం 20 ఏళ్ల కాలానికి దర్శనికత చూపారు. 1998లో విజన్ 2020 అంటే అప్పటి ప్రతిపక్ష నాయకులు హేళన చేశారు. కానీ దాని ఫలితాలు ఇప్పుడు రెండు తెలుగు రాష్ట్రాల ప్రజలూ అనుభవిస్తున్నారు. దేశంలో విజన్ కార్యక్రమాలకు నాంది పలికింది చంద్రబాబు. జగన్ అయిదేళ్లపాటు అరాచకాలతో, అక్రమాలతో రాష్ట్రాన్ని నాశనం చేస్తే, గాడి తప్పిన రాష్ట్రానికి ఊపిరి పోయడానికి సీఎం చంద్రబాబు విజన్ -2047ని తీసుకొచ్చారు. ముఖ్యంగా రాష్ట్రంలో దళితులు, వెనకబడిన కులాలకు ఉపయోగపడే విధంగా విజన్ 2047ను రూపొందించారు. దీని ముఖ్య ఉద్దేశం పేదరికాన్ని నిర్మూలించి అభివ ృద్ధిపథంలో నడపడం. 2047 నాటికి రాష్ట్రంలో ఉన్న ప్రజలు అందరూ పేదరికం నుంచి భయటపడి సంపన్నులు కావాలనేది విజన్ 2047లోని మొదటి అంశం. -ప్రభుత్వ, ప్రైవేటు భాగస్వామ్య విధానంతో అట్టడుగు వర్గాల వారిని ఆర్థికంగా బలోపేతం చేయటం దీని ఉద్దేశం. ప్రతి కుటుంబంలోనూ ఒక పారిశ్రామికవేత్త ఉండాలన్న దానికి అనుగుణంగా కార్యాచరణ త్వరలో ప్రవేశపెట్టనున్నారు. దీంతో ప్రస్తుతం కుటుంబం తలసరి ఆదాయం రూ.2.70 లక్షలు ఉంటే 2047 నాటికి రూ.36 లక్షలకు పెరుగుతుంది.

రాష్ట్రం విడిపోయిన తరువాత ఏపీ విద్యార్థులకు ఉద్యోగావకాశాలు తక్కువయ్యాయి. జగన్ అయిదేళ్ల పాలనలో ఉద్యోగా లిస్తామని నమ్మబలికి విద్యార్థులను మోసం చేశారు. దాన్ని ద ృష్టిలో పెట్టుకుని ప్రస్తుత ప్రభుత్వం ప్రతి విద్యార్థికీ ఉద్యోగం కల్పించాలని సంకల్పించింది. దాని కోసం ప్రత్యేక స్కిల్ సెంటర్లు ఏర్పాటు చేసి శిక్షణ ఇస్తున్నారు. 2014లో టీడీపీ హయాంలో హెచ్‌సీఎల్, గన్నవరం ఐటీ పార్కులో ఉద్యోగాలు కల్పించారు. ఇప్పుడు అధికారంలోకి వచ్చిన తరువాత టీసీఎస్, గూగుల్ వంటి కంపెనీలు పెట్టుబడులు పెట్టడానికి ముందుకు వచ్చాయి. 2047 నాటికి ఆంధ్రప్రదేశ్‌ను నిరుద్యోగులు లేని రాష్ట్రంగా తీర్చద్దిదాలన్న లక్ష్యంతో పనిచేస్తున్నారు.

విజన్ 2020లో భాగంగా గోదావరి, క ృష్ణా? నదులు అనుసంధానం చేసి వేలాది ఎకరాలకు నీరు అందిస్తున్నారు. ఇప్పుడు ఈ విజన్ 2047తో త్వరలో రాయలసీమ వరకు నదులు అనుసంధానం చేసి నీటి కొరతను తీర్చడాన్ని ధ్యేయంగా పెట్టుకున్నారు. ఇప్పటికీ మన రాష్ట్రంలో నీరు అందని గ్రామాలు చాలా ఉన్నాయి. 2047 నాటికి ప్రతి గ్రామానికీ నీరు అందించడమే లక్ష్యంగా పెట్టుకుంది. విజన్ 2020లో డ్రిప్ పద్ధతిని పరిచయం చేసినప్పుడు అందరూ ఏంటో అనుకున్నారు. ఇప్పుడు ఆ డ్రిప్ పద్ధతి లేనిదే ప్రధాన పంటలు సాగు కావడం లేదు. విజన్ 2047లో కూడా అలాంటి అధునాతన సాంకేతికత పద్ధతులను రైతులకు పరిచయం చేసి లాభసాటిగా మార్చాలని నిర?యించారు. పంటకోత అనంతరం నష్టాలు తగ్గించేందుకు ఏఐ, ఐఓటీ, రోబోటిక్స్, డ్రోన్ల వినియోగం పెరగాలని విజన్ 2047 సూచించింది. చిన్న రైతులకు డిజిటల్ సేవలు, మైక్రో క్రెడిట్ సౌకర్యాలు, పంటల బీమా, రియల్ టైమ్ రాయితీలను అందించనున్నారు. దీంతో రైతు లాభదాయకంగా మారడానికి అవకాశాలు ఉంటాయి. రానున్న కాలంలో దేశ రవాణా మొత్తం లాజిస్టిక్స్ మీద ఆధారపడి ఉంటుంది. ఈ రంగంలో యువతకు ఉద్యోగావకాశాలు కూడా ఎక్కువగా ఉంటాయి.

పారిశ్రామిక రంగంలో చంద్రబాబు వాగ్దానాలను ఒక్కొక్కటే నెరవేరుస్తూ వస్తున్నారు. పరిశ్రమల స్థాపనలో పాలనాపరమైన అడ్డంకులను అధిగమించి కేవలం 15 రోజుల్లో కొత్త పరిశ్రమలకు అనుమతులు లభించేలా చట్టాన్ని తెచ్చారు. ఈ విషయంలో దేశానికే ఆదర్శప్రాయంగా నిలిచారు. ప్రస్తుత దేశ జీడీపీలో 14 శాతం రవాణాకే ఖర్చవుతున్నది. దీనిని తగ్గించి, రహదారులు నిర్మించి, జలరవాణాను ఉపయోగించుకొని, తద్వారా రవాణ వ్యయం తగ్గించి ప్రపంచస్థాయి లాజిస్టిక్స్‌లో ఏపీకి ప్రత్యేక స్థానాన్ని కల్పించనున్నారు. విజన్ 2020 ప్రవేశపెట్టక ముందు రాష్ట్రంలో కరెంట్ కష్టాలు ఎక్కువగా ఉండేవి. స్వాతంత్ర్యం వచ్చిన నాటి నుంచి ఏపీలో 5 వేల మెగావాట్లు విద్యుత్తు ఉత్పత్తి అయితే చంద్రబాబు 2004 పదవి అయిపోయే నాటికి 10వేల మెగావాట్లు విద్యుత్తును ఉత్పత్తి చేశారు. దీంతో రైతులకు ఉచిత కరెంట్ ఇవ్వగలిగారు. ప్రస్తుత విద్యుత్తు కొనుగోలు ధర యూనిట్‌కు రూ.5.19 ఉండగా, ఈ ఏడాది దానిని రూ. 4.80 తగ్గించారు. రానున్న కాలంలో గ్రీన్ హైడ్రోజన్ హబ్‌గా రాష్ట్రాన్ని నిలిపేందుకు క ృషి చేస్తారు. దానికి కావలసిన ఇంధన వనరులు అన్నీ ఉపయోగిస్తారు.

ఒకప్పుడు మన గురించిన సమాచారం నాలుగైదు రకాల పత్రాలలో ఉండేది. కానీ ఇప్పుడు ఒకే క్లిక్‌తో మన సమాచారం మొత్తం అందుబాటులోకి వచ్చేలా రూపకల్పన చేస్తున్నారు. మన భవిష్యత్తుకు డేటా చాలా అవసరం. వివిధ రకాలు సేవలను ఇందులో అనుసంధానం చేయనున్నారు. విజన్ 2020 ద్వారా విద్యా విప్లవం వచ్చింది. ప్రతి కిలోమీటరుకూ ప్రాథమిక పాఠశాల, మూడు కిలోమీటర్లకొక ఉన్నత పాఠశాల, గ్రామానికి ఒక జడ్పీ పాఠశాల, మండలానికి ఒక జూనియర్ కళాశాల, జిల్లాకి ఒక మెడికల్ కాలేజీ, వందలాది ఇంజినీరింగ్ కాలేజీలు చంద్రబాబు ప్రవేశపెట్టారు. ఇప్పుడు ప్రపంచంలోని అత్యుత్తమ విశ్వవిద్యాలయాలు ఏపీకి వస్తున్నాయి. విశాఖ, తిరుపతి, అమరావతిల్లో నాలెడ్జ్ హబ్‌లు ఏర్పాటు చేస్తారు. నైపుణ్యం శిక్షణ అందిస్తారు. ఇవి విజన్ 2047 ముఖ్య ఉద్దేశాలు. ఇవి సాకారం అయితే మన రాష్ట్రంలో ప్రతి ఇంట్లో ఒక ఉద్యోగి, ఒక పారిశ్రామికవేత్త ఉంటారు.

# వర్షాన్ని సైతం లెక్కచేయని పవన్ కళ్యాణ్..



మాట్లాడితే చాలు... అన్నా మీసం తిప్పు, మీసం తిప్పు అంటారు. నేను మీసం తిప్పితే రోడ్ల నిర్మాణం జరుగుతుందా? నేను ఛాతీ గుద్దుకుంటే రోడ్లు పడతాయా?... నేను వెళ్లి ప్రధానమంత్రి గారికి దణ?ం పెట్టి, సమస్యను ముఖ్యమంత్రి గారి ద ృష్టికి తీసుకెళితే రోడ్లు పడతాయి. అందుకే, మీసాలు తిప్పడాలు, ఛాతీలు కొట్టుకోవడాలు నాకు చేతకావు... నాకు పనిచేయడమే తెలుసు" అంటూ పవన్ కల్యాణ్ అభిమానులకు హితోపదేశం చేశారు.

## అనాధ ఆశ్రమం కబ్జాకు
## వైఎస్ఆర్‌సీపీ ప్రయత్నం

అధికారంలో లేకపోయినా రాష్ట్రంలో వైఎస్ఆర్‌సీపీ నేతలు కొందరు అక్కడక్కడ దౌర్జన్యాలకు పాల్పడుతునే ఉన్నారు. తాజాగా ఓ అనాధ ఆశ్రమం కబ్జాకు వైఎస్ఆర్‌సీపీ నేత తన అనుచులతో ప్రయత్నించాడు. గుంటూరు జిల్లా , రెడ్డి పాలెం సమీపంలోని బాల వికాస కేంద్రం కబ్దాకు యత్నించారు. వైఎస్ఆర్‌సీపీ నేత ఆరిక శ్రీనివాస్ రెడ్డి తన రౌడీలతో గురువారం అర్ధరాత్రి వచ్చి హంగమా స ృష్టించాడు. అర్ధరాత్రి బాల వికాస కేంద్రంలో చర్చి కూల్చివేశాడు. ప్రోక్లైనర్‌తో భవనాలు కూల్చివేసే ప్రయత్నం చేశాడు. దీంతో స్థానికులు అడ్డుకున్నారు. తన రౌడీలతో స్థానికులపై దాడికి ప్రయత్నించాడు. కాగా చర్చి పూర్వ విద్యార్ధుల ఆధ్వర్యంలో నడుస్తోంది. 50 ఏళ్ల నుంచి బాల వికాస కేంద్రం నడుస్తోంది. దివిసీమ ఉప్పెనలోని అనాధ పిల్లలతో ఆశ్రమం ప్రారంభమైంది వాటిపై కన్నేసిన ఆరిక శ్రీనివాస్ రెడ్డి కబ్జాకు యత్నించాడు.

## కేటీఆర్ కుదుర్చుకున్న ఒప్పందం విలువ
## రూ. 600 కోట్లు: రేవంత్ రెడ్డి

. ఎఫ్ఈవో ప్రతినిధులు తనను కలిసిన తర్వాతే తనకు ఈ విషయం తెలిసిందని చెప్పారు.

కార్ రేస్ నిర్వాహకులతో కేటీఆర్ కుదుర్చుకున్న ఒప్పందం రూ. 600 కోట్ల విలువైనదని రేవంత్ అన్నారు. పెండింగ్ డబ్బుల కోసం నిర్వాహకులు తన వద్దకు వచ్చినప్పుడే ఆ విషయం తన ద ృష్టికి వచ్చిందని చెప్పారు. తాను జాగ్రత్త పడటం వల్ల రూ. 450 కోట్లు మిగిలాయని అన్నారు. ఈ విషయంపై ఏసీబీ విచారణ జరుగుతోందని అన్నారు. కేటీఆర్ వేసిన పిటిషన్ పై హైకోర్టులో విచారణ జరుగుతోందని... అందువల్ల తాను ఎక్కువ మాట్లాడడంలేదని చెప్పారు.

## పార్లమెంట్‌లో మళ్లీ అదే రచ్చ..

పార్లమెంట్ శీతాకాల సమావేశాలకు చివరి రోజైన శుక్రవారం కూడా ఉభయ సభల్లో గందరగోళ పరిస్థితులు నెలకొన్నాయి. అంబేద్కర్‌పై కేంద్ర మంత్రి అమిత్ షా వ్యాఖ్యలను నిరసిస్తూ రాజ్యసభలో కాంగ్రెస్ ఎంపీలు నినాదాలు చేశారు. దీంతో సభను మధ్యాహ్నం 12 గంటలకు వాయిదా వేస్తూ రాజ్యసభ ఛైర్మన్ జగ్‌దీప్ ధన్‌ఖడ్ నిర?యం తీసుకున్నారు. సభా నాయకులు, విపక్ష నేతలు తన ఛాంబర్‌కు వచ్చి కలవాలని ఆయన కోరారు.

మరోవైపు, లోక్‌సభ ఉదయం 11 గంటలకు ప్రారంభమైంది. విపక్ష ఎంపీల నినాదాలపై స్పీకర్ ఓం బిర్లా మాట్లాడుతూ.. పార్లమెంటు గౌరవాన్ని, సభలో శాంతిని కాపాడాల్సిన బాధ్యత ప్రతి ఒక్క సభ్యుడిపైనా ఉందని పునరుద్ఘాటించారు. జాతీయగీతాలాపన పూర్తయిన వెంటనే సభను వాయిదా వేస్తున్నట్లు ఆయన ప్రకటించారు. శీతాకాల సమావేశాలకు ముగింపు సూచకంగా వాయిదా వేశారు. దీంతో దిగువ సభ నిరవధిక వాయిదా పడింది. కాగా, వన్ నేషన్ వన్ ఎలక్షన్ బిల్లును సంయుక్త పార్లమెంటరీ కమిటీకి (జేపీసీ) పంపించేందుకు లోక్‌సభ ఆమోదం తెలిపింది.

## కళ్లకు గంతలు కట్టుకొని... సమస్యలు పరిష్కరించాలని

**కలెక్టరేట్ ఎదుట నిరసన తెలుపుతున్న సమగ్ర శిక్ష ఉద్యోగులు**

**రంగారెడ్డి** సమగ్ర శిక్ష ఉద్యోగులు నిరసన కార్యక్రమం కొనసాగుతోంది. 14 రోజు శుక్రవారం కలెక్టరేట్ ఎదుట రోడ్డుపై కూర్చుని కళ్లకు గంతలు కట్టుకుని నిరసన తెలిపారు. ఏఐటీయూసీ రాష్ట్ర జనరల్ సెక్రటరీ యాదయ్య, సీఐటీయూ రాష్ట్ర సెక్రటరీ పద్మ ఉద్యోగులకు సంఘీభావం తెలిపారు. ఉద్యోగులను రెగ్యులరైజ్ చేయడంతో పాటు జీవిత బీమా, ఆరోగ్య భద్రత కల్పించాలని, ప్రాణాలు కోల్పోయిన ఉద్యోగుల కుటుంబ సభ్యులకు ఎక్స్‌గ్రేషియా ప్రకటించాలని డిమాండ్ చేశారు. పదవీరమణ పొందిన వారికి బెనిఫిట్స్ ప్రకటించాలన్నారు. కార్యక్రమంలో సంఘం నాయకులు అజీజ్, సంపత్, సాయికుమార్, శ్రీలత పాల్గొన్నారు.



# దేశ ప్రజలకు కేంద్రమంత్రి అమిత్ షా క్షమాపణ చెప్పాలి







**వెలుగోడు డిసెంబర్ 20 పల్లె వెలుగు**

వెలుగోడు మదీనా సెంటర్ లో ఎస్ డి పి ఐ పార్టీ శ్రీశైలం అసెంబ్లీ ప్రెసిడెంట్ ఆరిఫ్ హుస్సేన్ గారి ఆధ్వర్యంలో నిరసన కార్యక్రమం నిర్వహించబడింది. భారత పార్లమెంట్‌లో అమిత్ షా, డా.బి ఆర్ అంబేద్కర్ విలువలను అవమానించిన చర్యలను తీవ్రంగా ఖండిస్తూ ఈ నిరసన కార్యక్రమం జరిగింది.

ఈ సందర్భంగా ఎస్ డి పి ఐ పార్టీ శ్రీశైలం అసెంబ్లీ ప్రెసిడెంట్ ఆరిఫ్ హుస్సేన్ గారు మాట్లాడుతూ,అమిత్ షా తన వ్యాఖ్యలపై దేశ ప్రజలకు క్షమాపణ చెప్పాలి లేదా తన పదవికి వెంటనే రాజీనామా చేయాలి,అని డిమాండ్ చేశారు.బీజేపీ మరియు ఆర్ ఎస్ ఎస్ అనుసరిస్తున్న విధానాలు దేశ ప్రజల హక్కులను కించపరుస్తున్నాయని, డా. బి ఆర్ అంబేద్కర్ భావజాలాన్ని తుంగలో తొక్కుతున్నాయని ఆయన విమర్శించారు.

రవికుమార్ (న్యాయవాది) గారు మాట్లాడుతూ భారత రాజ్యాంగ నిర్మాత డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ పై కేంద్ర హోం శాఖ మంత్రి అమిత్ షా అనుచిత వ్యాఖ్యలు తక్షణమే దేశ ప్రజలకు క్షమాపణ చెప్పాలని అమిత్ షా గారికి కేంద్ర హోంమంత్రి పదవి రావడానికి కారణం బాబా సాహెబ్ అంబేద్కర్ గారు ఇచ్చి నటువంటి రాజ్యాంగమె కారణం అని చెప్పారు బీజేపీ మరియు ఆర్ఎస్ఎస్ సంస్థల తీరుపై తీవ్రంగా మండిపడ్డారు.

వెలుగోడు మేజర్ గ్రామపంచాయతీ సర్పంచ్ వేల్పుల జైపాల్ గారు మరియు లిటిల్ ఏంజెల్స్ స్కూల్ కరస్పాండెంట్ ఇమ్మానియేల్ గారు మాట్లాడుతూ డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ ఈ దేశానికి రాజ్యాంగాన్ని అందించిన గొప్ప మహానుభావుడు ఈరోజు ప్రతి ఒక్కరూ స్వేచ్ఛగా మాట్లాడుతూ స్వేచ్ఛగా తిరుగుతున్నారంటే అంబేద్కర్ యొక్క రాజ్యాంగ ఫలితం అలాంటి పార్లమెంట్ సాక్షిగా చేస్తూ కేంద్ర హోం శాఖ మంత్రి మాట్లాడడం హేమమైన చర్య అన్నారు రాజ్యాంగం ప్రజాస్వామ్యం అన్న విలువ లేదన్నారు.ఈ నిరసన కార్యక్రమంలో ఎస్ డి పి ఐ పార్టీ శ్రీశైలం అసెంబ్లీ కార్యదర్శి తౌసిఫ్ ,కమిటి సభ్యులు హుస్సేన్, సద్దాం నాయకులు పలువురు పార్టీ నాయకులు,కార్యకర్తలు పాల్గొన్నారు...

# కేంద్ర హెూం శాఖ మంత్రి అమిత్ షా వెంటనే రాజీనామా చేయాలి



**పల్లె వెలుగు డిసెంబర్ 20** నంద్యాల జిల్లా కార్యదర్శి రాష్ట్ర మహిళా అధ్యక్షులు రంగమ్మ డోన్ మండలం కార్యదర్శి కే రాజకుమార్ మాట్లాడుతూ రాజ్యాంగం 75వ వార్షికోత్సవం సందర్భంగా రాజ్యసభ లో జరిగిన చర్చల్లో కేంద్ర హెూం శాఖ మంత్రి అమిత్ షా డాక్టర్ బిఆర్ అంబేద్కర్ ను కించపరిచే విధంగా దేశ ప్రజల మనోభావాలు దెబ్బతి నే విధంగా ఉన్నాయని అందుకు భారతదేశ ప్రజలకు అమీషా క్షమాపణ చెప్పాలని డిమాండు చేశారు. పార్లమెంటు సభ్యులు డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ రచించిన రాజ్యాంగం పై ప్రమాణం చేసిన అమీషా తిరిగి అంబేద్కర్ పై కులమత అహంకారంతో పనికిమాలిన వ్యాఖ్యలు చేయడం సిగ్గు చేటని అన్నారు. అంబేద్కర్ రచించిన రాజ్యాంగం ప్రకారం పోటీ చేయకుండా అమిత్ షా కనీసం పంచాయతీ బోర్డు సభ్యుడు కాలేదన్నారు ప్రభుత్వ ప్రజలు అనుభవిస్తున్న పదవులన్నీ అంబేద్కర్ ప్రసాదించిన వేనని వారు గుర్తు చేసుకోవాలని అన్నారు. రాజ్యాంగం రద్దుచేసి మనస్మృతిని అమలు చేసినందుకు బిజెపి ఆర్ఎస్ఎస్ కుట్రలో భాగమే ఈ వ్యాఖ్యలు చేయడం అని అన్నారు రాజ్యాంగంపై జాతీయ జెండా బిజెపి ఆర్ఎస్ఎస్ కు గౌరవం లేదని మరోసారి నిరుపితం అయిందని అన్నారు. భారత రాజ్యాంగాన్ని కాపాడుకు నే బాధ్యత భారత దేశ ప్రజలపై ఉందని ఐక్య పోరాటాలకు ప్రజలందరూ సిద్ధ పడాలని వారు తెలిపారు.ఈ కార్యక్రమంలో జయమ్మ మరియు రావుఫ్ పాల్గొన్నారు.

# సబ్ స్టేషన్ లలో మరమ్మత్తుల కారణంగా విద్యుత్ అంతరాయం కలుగును



**బనగానపల్లి పల్లె వెలుగు డిసెంబర్ 20:-** బనగానపల్లె,పాతపాడు మరియు పసపుల సబ్ స్టేషన్ , పరిసర గ్రామాల ప్రజలకు,రైతులకు మరియు విద్యుత్ వినియోగదారులకు తెలియచేయడం ఏమనగా రేపు 3వ శనివారము 21.12.2024 తేదిన ఉదయం 9:00 గంటల నుండి మధ్యాహ్నం 1:00 గంట వరకు, సబ్ స్టేషన్ లలో మరమ్మత్తుల కారణంగా విద్యుత్ అంతరాయం కలుగును.కావున విద్యుత్ వినియోగదారులు మరియు రైతులు సహకరించవలసినదిగా కోరుతున్నాం.

ముఖ్య గమనిక : రైతులకు రేపు ఒక్క రోజు మాత్రమే 9:00 గంటల ఉచిత విద్యుత్ ఉదయం 4:00 గంటల నుంచి 9:00 గంటల (5 గంటలు) వరకు తిరిగి మధ్యాహ్నం 1:00 గంట నుండి 5:00 గంటల వరకు (4 గంటలు) 3 ఫేస్ సప్లై ఇవ్వబడును.

ఇట్లు
శ్రీనివాసులు,%ూజుజు
విద్యుత్ శాఖ,
బనగానపల్లె..

# మంగళగిరి నియోజకవర్గాన్ని నా గుండెల్లో పెట్టుకుని కాపాడుకుంట.



**అమరావతి (పల్లె వెలుగు డిసెంబర్ 20:-**

ప్రజలు నాపై పెట్టిన బాధ్యతను తూచా తప్పకుండా నెరవేరుస్తా.
మంగళగిరిలో సెమీ క్రిస్మస్ వేడుకల్లో మంత్రి నారా లోకేష్.
బాప్టిస్టుపేటలో క్రిస్మస్ స్టార్ ఆవిష్కరణ.
ఏపీఎస్పీ 6వ బెటాలియన్ క్యాంప్ సెమీ క్రిస్మస్ వేడుకల్లో పాల్గొన్న మంత్రి నారా లోకేష్.

# మరో కొత్త వందేభారత్ స్లీపర్ రైళ్ల చర్చ

**ఆంధ్రప్రదేశ్ పల్లె వెలుగు డిసెంబర్ 20:-**ఏపీకి మరో వందేభారత్ రైలు రానుందనే చర్చ జోరుగా సాగుతోంది. ఏపీ నుంచి ఇప్పటికే కొత్త వందేభారత్ రైళ్లను ప్రారంభించాలని కేంద్రానికి ప్రతిపాదనలు అందాయి. పలువురు ఎంపీలు రైల్వేమంత్రి అశ్విని వైష?వ్ను కలిసి ఈ విషయం గురించి విజప్తి చేశారు. అయితే కొన్ని రైళ్లపై కేంద్రం సానుకూలంగా స్పందించినట్లు తెలిపారు.ఈ మేరకు ఒకటి, రెండు వందేభారత్ రైళ్లు ప్రారంభమయ్యే అవకాశాలున్నాయని అధికారులు చెబుతున్నారు. ఈ మేరకు తాజాగా మరో వందేభారత్ రైలు ప్రతిపాదనాలు తెరపైకి వచ్చాయని సమాచారం. విశాఖ నుంచి వందేభారత్ రైళ్ల సంఖ్యను మరిన్ని పెంచాలని పలువురు ప్రజా ప్రతినిధులు ఇప్పటికే కేంద్ర ప్రభుత్వాన్ని కోరారు. ఇప్పటికే విశాఖపట్నం ఎంపీ వందేభారత్ రైళ్ల సంఖ్యను పెంచాలని కోరారు. విశాఖ నుంచి బెంగళూరుకు రైలు నడపాలనే ప్రతిపాదన కూడా వచ్చింది. అయితే తాజాగా మరో ప్రతిపాదనను అధికారులు తీసుకొచ్చారు. విశాఖ నుంచి బెంగళూరుతో పాటుగా తిరుపతికి కూడా వందేభారత్ నడపాలని ప్రజా ప్రతినిధులు రైల్వే అధికారుల్ని కోరారు. అయితే తిరుపతి, బెంగళూరుకు వందేభారత్ స్లీపర్ రైళ్లను ప్లాన్ చేస్తున్నారనే చర్చ జరుగుతోంది. ఈ విషయం గురించి రైల్వే అధికారుల నుంచి సానుకూలంగా స్పందన వచ్చినట్లు తెలుస్తోంది. ముందుగా విశాఖ నుంచి తిరుపతికి వందేభారత్ స్లీపర్ క్లాస్ నడిపే అవకాశం ఉందని తెలుస్తుంది. అయితే దీనిపై ఇంకా క్లారిటీ రావాల్సి ఉండగా..దానికి కొంత సమయం పడుతుందని అధికారులు అంచనా వేస్తున్నారు.

అయితే తొలి వందేభారత్ స్లీపర్ క్లాస్ జనవరి నాటికి అందుబాటులోకి వస్తుందనే సమాచారం ఉంది. దీన్ని బట్టి విశాఖపట్నం కోటా వచ్చేసరికి కనీసం ఆరు నెలలు సమయం పడుతుందని అధికారులు అనుకుంటున్నారు. వచ్చే ఏడాది జూన్, జులై నాటికి విశాఖపట్నం–తిరుపతి వందేభారత్ స్లీపర్ క్లాస్ మొదలువుతుందని తెలుస్తుంది. విశాఖ నుంచి తిరుపతికి వందేభారత్ స్లీపర్ పట్టాలెక్కితే మంచి ఆదరణ ఖాయం అంటున్నారు. అయితే దీనిపై పూర్తిస్థాయిలో క్లారిటీ రావాల్సి ఉంది. అంతేకాదు తిరుపతి ఎంపీ గురుమూర్తి కూడా ఈ విశాఖ– తిరుపతి వందేభారత్ స్లీపర్ రైలు అంశాన్ని ప్రస్తావించారు. మరోవైపు ఇటీవల ఏపీకి మరో కొత్త వందేభారత్ వచ్చే అవకాశం ఉందనే చర్చ జరుగుతోంది. విజయవాడ నుంచి బెంగళూరుకు వయా గుంటూరు, పల్నాడు, రాయలసీమ మీదుగా వందేభారత్ ప్రారంభం అవుతుందనే చర్చ నడుస్తుంది. గతంలోనే స్థానిక ప్రజా ప్రతినిధులు రైల్వేమంత్రి అశ్విని వైష?వ్ను కలిసి కోరగా.. సానుకూలంగా స్పందించినట్లు సమాచారం.అయితే అధికారికంగా ప్రకటన మాత్రం రావాల్సి ఉంది

# హై టెన్షన్ విద్యుత్ వైర్లు తగిలి ఇద్దరు చిన్నారులకు గాయాలు



**ఆత్మకూరు డిసెంబర్ 20 పల్లె వెలుగు** ఆత్మకూరు కుబ్రా మసీద్ కాలనీ లో శు క్రవారం రాత్రి ఇద్దరు చిన్నారులు డాబా పై ఆడుకుంటూ ఉండగా ప్రమాదవశాత్తు హై టెన్షన్ విద్యుత్ వైర్లు తగిలి (6 సం) సిబక తుల్లా, (7సం) సమీర్ అనే ఇద్దరు చిన్నారులకు గాయాలయ్యాయి. సమీర్ అనే బాలుడు స్వల్ప గాయాలు కాగా సిబక తుల్లా అనే బాలుడికి తీవ్ర గాయాలయ్యాయి ఆత్మకూరు లోని ఓ ప్రైవేట్ హాస్పిటల్ లో ప్రథమ చికిత్స అనంతరం మెరుగైన వైద్యం కోసం కర్నూలుకు తరలించారు

# రాయలసీమ రామ్ చరణ్ అభిమానుల కోఆర్డినేటర్ పబ్బతి రవికుమార్ ని అభినందించిన గ్లోబల్ స్టార్ రామ్ చరణ్..

**హైదరాబాద్ ప్రతినిధి :- డిసెంబర్ 21 పల్లె వెలుగు** 20-12-2024 శుక్రవారం హైదరాబాద్ నందు గ్లోబల్ స్టార్ రామ్ చరణ్ ని కలవడం జరిగింది. ఈ సందర్భంగా నంద్యాలలో రాయలసీమ రామ్ చరణ్ అభిమానుల కోఆర్డినేటర్ "పబ్బతి రవికుమార్" చేస్తున్న సేవా కార్యక్రమాలకు అన్ని తెలుసుకొని ఎంతగానో అభినందించడం జరిగింది.



# ఏసుక్రీస్తు పుట్టినరోజు సందర్భంగా ముందస్తుగా సెమీ క్రిస్మస్ వేడుకలు

**బనగానపల్లి పల్లె వెలుగు డిసెంబర్ 20:-**

అందరికి నమస్కారములు ! 20/12/2024 వ తేదీన నంద్యాల జిల్లా బనగానపల్లి మండలం స్థానిక పొదుపు భవనం నందు ప్రభువైన ఏసుక్రీస్తు పుట్టినరోజు సందర్భంగా ముందస్తుగా సెమీ క్రిస్మస్ వేడుకలు ఘనంగా నిర్వహించడం జరిగినది. ఈ సెమీ క్రిస్మస్ వేడుకల్లో %ణ=ణూా బిఎజూరాఖ+ఖ ాూరావీ% డాక్టర్.అద్దాకుల శ్రీనివాస్ గారు,%జణం%, మండల సమైక్య లీడర్లు, గ్రామ సమైక్య లీడర్లు, అన్ని గ్రామ సంఘాల యొక్క %ూూాం% బిబుక్ కిపర్స్ మొదలగువారు హాజరు కావడం జరిగినది. ప్రభువైన యేసుక్రీస్తు చేసిన త్యాగాలు స్మరించుకొని మానవాళికి చేసిన త్యాగాలు గుర్తుకు చేసుకోవడం జరిగినది.



# నవజీవన్ బధిర బాలలకు నిత్యావసర వస్తువుల కిట్ల పంపిణీ





నంద్యాల ప్రతినిధి. డిసెంబర్ 20. పల్లె వెలుగు ):నంద్యాల దివ్యాంగుల సంక్షేమ సంఘం ఆధ్వర్యంలో శుక్రవారం అయ్యలూరు మెట్ట వద్ద ఉన్న నవజీవన్ బధిరుల పాఠశాలలో 150 మంది బాలలకు నిత్యావసర వస్తువుల కిట్లు పంపిణీ చేయడం జరిగింది.నంద్యాల దివ్యాంగుల సంక్షేమ సంఘం గౌరవ అధ్యక్షులు డాక్టర్ జి. రవిక ృష? అధ్యక్షతన జరిగిన ఈ కార్యక్రమంలో, నంద్యాల ఐఎంఏ మహిళా విభాగం అధ్యక్షురాలు డాక్టర్ కల్పన, ఆర్.ఆర్.ఆసుపత్రి నిర్వాహకులు డాక్టర్ రవికాంత్ రెడ్డి, సిసింద్రీ ఆసుపత్రి చిన్న పిల్లల వైద్య నిపుణులు డాక్టర్ మధుసూదన్ రెడ్డి, డాక్టర్ సురేంద్రనాథ్ రెడ్డి, డాక్టర్ భాగ్యలక్ష్మి, డాక్టర్ వకుళ క్రాంతి ల సౌజన్యంతో నిత్యావసర కిట్లను అందజేయడం జరిగింది. ఈ సందరరేగా డాక్టర్ రవి క ృష? మాట్లాడుతూ నంద్యాల దివ్యాంగుల సంక్షేమ సంఘం, ఐఎంఏ, లయన్స్ క్లబ్ ఆధ్వర్యంలో నంద్యాల పరిసర ప్రాంతాలలో ఉన్న ప్రత్యేక పాఠశాలలకు సేవా కార్యక్రమాలు నిరంతరం కొనసాగిస్తామని అన్నారు. పాఠశాలలో ఉన్న బధిర బాలలందరికీ ఐఎంఏ హెల్త్ కార్డులను పంపిణీ చేస్తామని, తద్వారా వారు ఉచిత ఓపిడి సేవలు నంద్యాలలో పొందవచ్చని అన్నారు. ఐఎంఏ నంద్యాల మహిళా విభాగం గౌరవాధ్యక్షురాలు డాక్టర్ నర్మద, అధ్యక్షురాలు డాక్టర్ కల్పన మాట్లాడుతూ నంద్యాల ఐఎంఏ మహిళా వైద్యుల విభాగం ఆధ్వర్యంలో త్వరలో నవజీవన్ పాఠశాలకు అవసరమైన క్రీడా పరికరాలు అందజేస్తామని తెలిపారు.

ఈ కార్యక్రమంలో డాక్టర్ కల్పన, డాక్టర్ నర్మద, డాక్టర్ అనూష, డాక్టర్ మధుసూదన రెడ్డి ,డాక్టర్ సురేంద్రనాథ్ రెడ్డి,నవజీవన్ పాఠశాల ప్రిన్సిపల్ పద్మావతి, సిస్టర్ శిరీష, అడ్మినిస్ట్రేటర్ రాజశేఖర్ , అధ్యాపక బ ృందం పాల్గొన్నారు.ఈ సందరరేగా బధిర బాలలు ప్రదర్శించిన న ృత్యాలు అలరించాయి. వినికిడి లేకపోయినప్పటికీ, సంగీతానికి, పాటలో ఉన్న భావానికి అనుగుణంగా డాన్స్ మాస్టర్ సైగలతో ఇచ్చే సూచనలకు చక్కటి న ృత్యాన్ని ప్రదర్శించారు.

డాక్టర్ కల్పన, డాక్టర్ నర్మద, డాక్టర్ అనూష, డాక్టర్ మధుసూదన రెడ్డి, కార్యదర్శిగా డాక్టర్ సురేంద్రనాథ్ రెడ్డి లను డాక్టర్ రవి క ృష? నంద్యాల దివ్యాంగుల సంక్షేమ సంఘం తరపున శాలువా, జ్ఞాపికలతో సత్కరించి అభినందించారు.

# రాజ్యాంగ నిర్మాత భారతరత్న డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ గారి పై కేంద్ర హోం మంత్రి అమిత్ షా చేసిన వాక్యాలను ఖండించిన కాంగ్రెస్ జానో జాగో



నంద్యాల ప్రతినిధి పల్లె వెలుగు డిసెంబర్20: రాజ్యాంగ నిర్మాత భారతరత్న డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ గారి పై కేంద్ర హోం మంత్రి అమిత్ షా చేసిన వాక్యాలను ఖండించిన కాంగ్రెస్ %అబఎశ్రీ% జానో జాగో .కాంగ్రెస్ మస్తాన్ ఐయూఎంఎల్ సలాం మౌలానాజానో జాగో సయ్యద్ మహబూబ్ బాషా మాట్లాడుతూ రాజ్యాంగ నిర్మాత భారతరత్న డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ గారి పై కేంద్ర హోం మంత్రి అమిత్ షా చేసిన వాక్యాలను ఖండించారు ఈ సందరరేగా వారు మాట్లాడుతూబిజెపి పాలకులు డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ గారు రాసిన రాజ్యాంగం ఆధారంగా పరిపాలన కొనసాగిస్తున్నారు కానీ వీరికి రాజ్యాంగం మీద ఎటువంటి నమ్మకం విశ్వాసం గౌరవము లేదు వారి ఆలోచన అంతా అంబేద్కర్ రాసిన రాజ్యాంగాన్ని తీసివేసి ఆర్ఎస్ఎస్ రాజ్యాంగాన్ని అమలు చేయాలని భావిస్తున్నారు అలాంటప్పుడు అంబేద్కర్ రాజ్యాంగాన్ని ఎలా గౌరవించగలరు ఆయన అన్నారు.

# ఈనెల 22వ తేదీన ఆదివారం

కర్నూల్ అవుట్డోర్ స్టేడియం నందు. 50వ జూనియర్. బాల బాలికల రాష్ట్రస్థాయి కబాడీ పోటీలకు.. జిల్లా స్థాయి కబడ్డీ పోటీలు లకు సెలక్షన్స్ నిర్వహించబడును. సమయం ఉదయం 9 గంటల లోపు రావలెను.12.1.2005.తరువాత జన్మించిన వారు ఉండాలి. కచ్చితంగా ఆధార్ కార్డు తెచ్చుకోవాలి. బాలురు 70 కేజీల. లోపు. వయస్సు 20 సంవత్సరాలు లోపు ఉండవలెను. బాలికలు 65 కేజీల లోపు. వయస్సు 20 సంవత్సరాలు లోపు ఉండవలెను. వివరాల కొరకు కర్నూలు జిల్లా కబాడీ అసోసియేషన్ సెక్రెటరీ. ఆర్. సుభకర్. జాయింట్ సెక్రెటరీ ఎస్ అమర్ ప్రకాష్.9701012329.9849141547. వీరిని సంప్రదించవలసిన దిగా. కోరడమైనది.

అలాగే సెలెక్ట్ అయిన వాళ్లకు. జనవరి 3.వ. తేదీ నుండి 5.వ. తేదీ వరకు కర్నూలు జిల్లా. కర్నూలు నందు కేఈ ఫామ్ హౌస్ గ్రౌండ్ నందు. 50.వ రాష్ట్రస్థాయి కబాడీ పోటీలు నిర్వహించబడును. సెలక్షన్ కమిటీ సభ్యులు. గోవిందు. విజయ్. సురేష్. పాల్గొన్నారు. ముఖ్యంగా ఇక్కడ సెలెక్ట్ అయిన వాళ్లు. 50.వ. నేషనల్ కబాడీ టోర్నమెంట్ హరిద్వార్ నందు. జనవరి.నెల 8 నుండి 11వ తేదీ వరకు నేషనల్ కబాడీ టోర్నమెంట్ జరుగుతుంది. ఇట్లు అమర్ ప్రకాష్ కర్నూలు జిల్లా కబాడీ అసోసియేషన్ జాయింట్ సెక్రెటరీ ఆదోనిజెపి పాలకులు డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ గారు రాసిన రాజ్యాంగం ఆధారంగా పరిపాలన కొనసాగిస్తున్నారు కానీ వీరికి రాజ్యాంగం మీద ఎటువంటి నమ్మకం విశ్వాసం గౌరవము లేదు వారి ఆలోచన అంతా అంబేద్కర్ రాసిన రాజ్యాంగాన్ని తీసివేసి ఆర్ఎస్ఎస్ రాజ్యాంగాన్ని అమలు చేయాలని భావిస్తున్నారు అలాంటప్పుడు అంబేద్కర్ రాజ్యాంగాన్ని ఎలా గౌరవించగలరు ఆయన అన్నారు.

# భారతదేశ ప్రజలకు అంబేద్కర్ వాదులకు అమిత్ షా క్షమాపణ చెప్పాలి

## -కేంద్ర క్యాబినెట్ నుంచి అమిత్ షాను తక్షణమే తొలగించాలి.

నంద్యాల ప్రతినిధి. డిసెంబర్ 20 . పల్లె వెలుగు ):కాంగ్రెస్ నంద్యాల జిల్లా కార్యాలయంలో ఏర్పాటు చేసిన సమావేశంలో సేవ దళరాష్ట్ర కార్యదర్శి మస్తాన్ ఖాన్ మాట్లాడుతూ మానవుల గౌరవానికి అంబేద్కర్ ప్రతీక అన్నారు.అంబేద్కర్ యొక్క చరిత్రను తుడిచిపెట్టి కుట్ర చేస్తున్నారు అంబేద్కర్ ఈ దేశానికి రాజ్యాంగాన్ని అందించిన గొప్ప మహానుభావుడు ఈరోజు ప్రతి ఒక్కరు స్వేఛగా మాట్లాడుతున్నారు,స్వేఛగా తిరుగుతున్నారు .అంటే అంబేద్కర్ యొక్క రాజ్యాంగ ఫలితాల వలన అలాంటి మహానుభావుడిని పార్లమెంట్ సాక్షిగా అవహేళన చేస్తూ కేంద్రమంత్రి అమిత్ షా మాట్లాడడం దుర్మార్గమైన చర్య బిజెపి ప్రభుత్వం ఒంటెద్దు పోకడతో పరిపాలన చేస్తుందని ప్రజలను గౌరవించి ప్రజాస్వామ్యాన్ని కాపాడుదామనే ఆలోచన లేదు. వ్యక్తుల యొక్క అవసరాల కోసం కార్పొరేట్ శక్తులకు కొమ్ముకాస్తూ ఈ పది సంవత్సరాల్లో పరిపాలన కొనసాగించారు. వారికి రాజ్యాంగం అన్న, ప్రజాస్వామ్యం అన్న విలువలేదు. మన దేశంలో ఎంతోమంది నోరులేని వారికి అభాగ్యులకు అంబేద్కర్ గారు కొన్ని హక్కులు ఇచ్చారు. ఈరోజు రాజ్యాంగానికి తూట్లు పొడుస్తున్న బిజెపికి వ్యతిరేకంగా ప్రజలు పోరాటం చేయాలని అంబేద్కర్ వాదులు,పూలే వాదులు, ఇలాంటి వాటిపైన నిరసనలు తెలపాలని కోరారు. ఇలాంటి వ్యాఖ్యలు చేసిన అమిత్ షా ను తక్షణమే మంత్రి పదవి నుంచి తొలగించాలి అంబేద్కర్ ను అవమానించినందుకు అమిత్ షా వెంటనే క్షమాపణలు చెప్పాలని, భారత రాజ్యాంగానికి ఇది ఘోర అవమానమని - దళిత, గిరిజన, బీసీ, మైనారిటీ ప్రజల మనోభావాలు తీవ్రంగా దెబ్బతీసినట్లే.

అంబేద్కర్ రచించిన రాజ్యాంగాన్ని రద్దు చేసి మనుస్మ ృతిని అమలు చేసేందుకు సంఘ్ పరివార్ కుట్రలో భాగమే ఇదంతా.

మనుస్మ ృతిని బీజేపీ విశ్వసిస్తుంది కాబట్టే అనుక్షణం రాజ్యాంగంపై దాడి చేస్తోంది.



రాజ్యాంగ నిర్మాతను ప్రతి సారి హేళన చేస్తోంది.మన రాజ్యాంగం మీద, మన జాతీయ జెండా మీద బీజేపీకి గౌరవం లేదని మరోసారి నిరూపితం కాంగ్రెస్ పార్టీ సేవాదళ్ రాష్ట్ర కార్యదర్శి మస్తాన్ ఖాన్ మీడియా ముఖంగా తీవ్రంగా ఖండించారు.

# పెన్సిల్ ముక్క పై సూక్ష్మ కళ... భళా

-కళారత్న చింతలపల్లె కోటేష్





నంద్యాల ప్రతినిధి. డిసెంబర్ 20 . పల్లె వెలుగు

:నంద్యాల కు చెందిన ప్రముఖ చిత్రకారుడు కళారత్న చింతలపల్లె కోటేష్ ప్రపంచ ధ్యాన దినోత్సవం పురస్కరించుకొని వినూత్న%శీ% గా వైట్ పెన్సిల్ లెడ్ (పెన్సిల్ ముక్క )పై ధ్యానం చేస్తున్న వ్యక్తి మరియు ప్రపంచ భూగోళం ఇలా రెండు సూక్ష్మ చిత్రాలను వాటర్ కలర్స్ తో మైక్రో బ్రష్ ద్వారా చిత్రించారు. ఈ సందర్భంగా కోటేష్ మాట్లాడుతూ ప్రతి సంవంత్సరం డిసెంబర్ 21 వ తేది న ప్రపంచ ధ్యాన దినోత్సవం జరుపుకోవాలని ఏకగ్రీవంగా ఐక్యరాజ్య సమితి ఆ మోధించింది. ప్రపంచ ధ్యాన దినోత్సవం పై భారత్ తీర్మానం. ఐక్యరాజ్య సమితి ఆమోదం.ధ్యానం వలన చాలా ప్రయోజనాలు వుంటాయని ఆరోగ్య నిపుణులు పరిశోధన చేసి తెలిపారు. ధ్యానం వలన ఒత్తిడి తగ్గించడమే కాకుండా శారీరకంగా, మానసికంగా ఆరోగ్యాన్ని కాపాడుకోవచ్చు. రోజు ఐదు నిముషాలు ధ్యానం చేస్తే మంచి ఫలితం ఉంటుంది. మెడిటేషన్ మెడిసన్ గా పని చేస్తుంది. జ్ఞాపక శక్తిని మెరుగు పరుస్తూ నెగటివ్ ఆలోచనలను దూరం చేస్తుంది. చక్కగా నిద్ర పడుతుంది. ఒత్తిడి, భయం, ఆందోళన, కోపం, నిరాశ వంటివి తగ్గించి మనిషిని ఆరోగ్య వంతుడి గా చేస్తుంది. ధ్యానం ఏకాంతంగా, ప్రశాంతంగా వుండే చోటు చూసుకొని చేయాలి.పూర్వం ఎళీళీషులు, మహా నీయులు ధ్యానం చేసి ఆరోగ్యం గా ఉండి వందల సవత్సరాలు జీవించారు. మొట్ట మొదటి సారిగా ఈ ప్రపంచ ధ్యాన దినోత్సవం డిసెంబర్ 21 వ జరుపుకుంటున్నాము. ప్రతి ఒక్కరు దీన్ని ఆస్వాదించి ధ్యానం చేసి ఆరోగ్యంగా, శక్తి వంతులుగా జీవిస్తాము.

# మహాశివరాత్రి బ్రహ్మోత్సవాలను సమర్ధవంతంగా నిర్వహించేందుకు అందరు కృషి చేయాలి



శ్రీశైలం . డిసెంబర్ 20 . . పల్లె వెలుగు

శ్రీశైలం లో మహాశివరాత్రి బ్రహ్మోత్సవాలను సమర్ధవంతంగా నిర్వహించేందుకు అందరు క ృషి చేయాలని కార్యనిర్వహణాధికారివారు ఎం. శ్రీనివాసరావు అన్నారు.మహాశివరాత్రి బ్రహ్మోత్సవాలు ఫిబ్రవరి 19 నుండి మార్చి 1 వరకు జరుగనున్నాయి.11 రోజులపాటు జరిగే మహాశివరాత్రి బ్రహ్మోత్సవాల ఏర్పాట్లపై చర్చించేందుకు కార్యనిర్వహణాధికారివారు ఎం. శ్రీనివాసరావు దేవస్థానం యూనిట్ అధికారులు, ఇంజనీరింగ్ అధికారులు పర్యవేక్షకులు, మరియు వైదిక కమిటీతో ప్రాథమిక సమావేశాన్ని నిర్వహించారు. ఈ సమావేశములో స్థానిక తహశీల్దార్ కె.వి.శ్రీనివాసులు, అటవీశాఖ రేంజ్ అధికారి సుభాష్రెడ్డి, మండల ప్రాథమిక వైద్యశాల వైద్యురాలు డా. ఆర్. శ్రీవాణి, స్థానిక పోలీస్ స్టేషన్ ఎ.ఎస్.ఐ బి.సి. గురువయ్య, దేవస్థానం వైద్యశాలలో విధులు నిర్వహిస్తున్న అపోలో వైద్యులు డా. టి. శశిధర్ తదితరులు పాల్గొన్నారు.

సమావేశంలో ముందుగా గత సంవత్సరపు మహాశివరాత్రి బ్రహ్మోత్సవాల ఏర్పాట్లపై రూపొందించిన డాక్యుమెంటరీ ప్రదర్శించబడింది.కార్యనిర్వహణాధికారి ఎం. శ్రీనివాసరావు మాట్లాడుతూ జిల్లాయంత్రాంగ సహాయ సహకారాలతో మహాశివరాత్రి బ్రహ్మోత్సవాలను సమర్ధవంతంగా నిర్వహించేందుకు సిబ్బంది అందరు క ృషి చేయాలని సూచించారు. ప్రతి ఒక్క ఉద్యోగి కూడా భక్తుల సౌకర్యాల పట్ల పూర్తి శ్రద్ధవహించాలన్నారు.ముఖ్యరా భక్తులకు ఎలాంటి అసౌకర్యాలు కలగకుండా ఉండేందుకు అవసరమైన అన్ని చర్యలు చేపట్టాలని అన్ని విభాగాల వారిని ఆదేశించారు.అన్ని విభాగాల యూనిట్ అధికారులు, పర్యవేక్షకులు, ఆయా విభాగాలపరంగా చేపట్టాల్సిన చర్యలకు తగు ముందస్తున్న ప్రణాళికలను (యాక్షన్ ప్లాన్) రూపొందించాలన్నారు.తదనుగుణంగా ఏర్పాట్లలో నిమగ్నం కావాలన్నారు. అన్ని ఏర్పాట్లు కూడా ఫిబ్రవరి మొదటివారం చివరిలోగానే పూర్తయ్యేవిధంగా చర్యలు చేపట్టాలన్నారు.బ్రహ్మోత్సవాలు ఫిబ్రవరి 19వ తేదీ ప్రారంభమవుతున్నప్పటికీ, ముందస్తుగానే భక్తులు



క్షేత్రానికి చేరుకుంటారని చెబుతూ అన్ని ఏర్పాట్లు కూడా ముందస్తుగా పూర్తికావడం తప్పనిసరి అన్నారు.దేవస్థానం ఉద్యోగులందరు కూడా సమర్ధవంతంగా విధులు నిర్వహించి బ్రహ్మోత్సవాలను విజయవంతం చేయాలన్నారు. దేవస్థానం అన్ని విభాగాలు కూడా సమిష్టిగా పరస్పర సమన్వయంతో ఉత్సవ నిర్వహణలో విధులు నిర్వహించాలన్నారు.ముఖ్యంగా గత సంవత్సరం కంటే కూడా ప్రతీచోటకూడా అవకాశం మేరకు 20శాతం నుంచి 30శాతం దాకా అదనపు ఏర్పాట్లు ఉండాలన్నారు.అనంతరం కార్యనిర్వహణాధికారివారు విభాగాల వారీగా బ్రహ్మోత్సవ ఏర్పాట్లకు సంబంధించిన అంశాలను గురించి కూలంకుషంగా చర్చించారు. ఈ సందరరేగా ఆయా విభాగాధిపతులకు, పర్యవేక్షకులకు పలు ఆదేశాలు జారీ చేశారు.

# పోలీస్ ఉద్యోగ నియామక దేహదారుఢ్య పరీక్షలకు ఉచిత శిక్షణ తరగతులు



ఆత్మకూరు . డిసెంబర్ 20 పల్లె వెలుగు ):ఆత్మకూరు సబ్ డివిజన్ పరిసర ప్రాంతాల్లో పోలీస్ ఉద్యోగ నియామకాలకు సంబంధించి ప్రాథమిక పరీక్షలో ఉత్తీర?త సాధించి దేహదారుఢ్య పరీక్షలకు ఎంపికైన అభ్యర్థులకు జిల్లా పోలీస్ అధికారుల సూచనలతో ఆత్మకూరు డిఎస్పి రామంజి నాయక్ మరియు ఆత్మకూరు టౌన్ ఇన్స్పెక్టర్ రాము ఆధ్వర్యంలో ఈ దినము ఆత్మకూరు గవర్నమెంట్ జూనియర్ కాలేజ్ గ్రౌండ్ నందు ఉచితంగా ఫిజికల్ ట్రైనింగ్ ఇవ్వడం జరుగుతుంది.ఈ కార్యక్రమానికి ముఖ్య అతిధిగా డి ఎస్పీ హాజరై కార్యక్రమాన్ని ప్రారంబించడం జరిగింది.ఈ కార్యక్రమంలో దేహదారుఢ్య పరీక్షలకు ఆత్మకూరు గవర్నమెంట్ కళాశాల మైదానం నందు ఉన్నటువంటి మొక్కలను డోజర్ సహాయంతో క్లీన్ చేయించి, రోడ్ రోలర్ తో 100 మీటర్స్ లైన్స్ ,లాంగ్ జంప్, 1600 మీటర్స్ గ్రౌండ్ నందు గుంతలు లేకుండా చదును చేసి శుభ్రపరచడం జరిగింది. అనంతరం ఫిజికల్ టెస్ట్ కు



ఉచిత శిక్షణ ఇవ్వడం జరుగుతుంది. నేడు 31 మంది మగవారు 6 మంది ఆడవారు మొత్తం 41 మంది అభ్యర్థులు హాజరవ్వడం జరిగింది.ఫిజికల్ ట్రైనింగ్ శిక్షణ ఇచ్చుటకు దేవానంద్ మరియు శంకర్ అనే ఇద్దరు ఫిజికల్ డైరెక్టర్లను ఏర్పాటు చేసుకోవడం జరిగింది. ఈ ఉచిత శిక్షణ తరగతులను గ్రామీణ/పట్టణ ప్రాంతాలలో ఉండే అభ్యర్థులు సద్వినియోగం చేసుకోవాలని పోలీసు అదికారులు తెలియజేయడమైనది.

# పెండింగ్ కేసుల పరిష్కారం పై ప్రత్యేక దృష్టి





### -పోలీస్, న్యాయశాఖ అధికారులు సమన్వయంతో ముందుకు సాగాలి
### -ఫాస్ట్ ట్రాక్, ప్రత్యేక కోర్టులపై న్యాయ, హెూం మంత్రుల సమీక్ష

**అమరావతి డిసెంబర్ 20 పల్లె వెలుగు** రాష్ట్రంలో పెండింగ్ లో ఉన్న వివిధ రకాల కోర్టు కేసుల పరిష్కారంపై న్యాయశాఖ, పోలీస్ శాఖ అధికారులు సమన్వయంతో ముందుకు సాగాలని రాష్ట్ర న్యాయ, మైనారిటీ సంక్షేమ శాఖ మంత్రి ఎన్ఎండి ఫరూక్, హెూం శాఖ మంత్రి వంగలపూడి అనిత సూచించారు. శుక్రవారం వెలగపూడి సచివాలయంలోని కానారేన్స్ హాల్లో ఫాస్ట్ ట్రాక్ కోర్టులు, ప్రత్యేక కోర్టుల పనితీరు పై ముఖ్య అధికారులతో మంత్రులు సమీక్ష చేశారు. ఈ సందర్భంగా మంత్రులు ఫరూక్, అనిత మాట్లాడారు. కేసుల తీవ్రతను బట్టి, ఏ ఉద్దేశ్యంతో ఫాస్ట్ ట్రాక్ కోర్టులు, ప్రత్యేక కోర్టులు పనిచేస్తున్నాయో అందుకు అనుగుణంగా ఆయా కోర్టుల్లోని కేసులు ఎక్కువ కాలం కొనసాగకుండా వీలైనంత త్వరగా పరిష్కారం అయ్యేటట్లుగా సమన్వయంతో ముందుకు సాగాలని సూచించారు. అవసరమైతే రాష్ట్ర సర్వోన్నత న్యాయస్థానం ద ృష్టికి తీసుకువెళ్లి వారి ఆదేశానుసారం సమన్వయం తో ముందుకు సాగాలని సూచించారు. ముఖ్యంగా సంచలన కేసుల్లో బాధిత కుటుంబాలకు సత్వర న్యాయ పరిష్కారానికి టాస్క్ ఫోర్స్ కోర్టు, ప్రత్యేక కోర్టులు మరింత వేగంగా పనిచేయాలని సూచించడం జరిగింది. సమీక్ష సమావేశంలో న్యాయశాఖ కార్యదర్శి జి ప్రతిభా దేవి, హెూం శాఖ కార్యదర్శి తదితర ముఖ్యమైన అధికార బ ృందం పాల్గొన్నారు.

**23న విజయవాడలో క్రిస్మస్ తేనేటి విందు**

విజయవాడలో క్రిస్మస్ పర్వదినాన్ని పురస్కరించుకొని ఈనెల 23వ తేదీన ప్రభుత్వం తేనేటి విందు కార్యక్రమాన్ని నిర్వహిస్తున్నట్లు రాష్ట్ర న్యాయ మైనార్టీ సంక్షేమ శాఖ మంత్రి ఎన్ఎండి ఫరూక్ తెలిపారు. లబ్బీపేట ఏ ప్లస్ కన్వెన్షన్ సెంటర్ లో సోమవారం సాయంత్రం 5 గంటలకు కార్యక్రమం నిర్వహిస్తున్నట్లు తెలిపారు. తేనేటి విందు కార్యక్రమానికి ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు ముఖ్యఅతిథిగా హాజరవుతున్నట్లు తెలిపారు. రాష్ట్ర ప్రభుత్వం నిర్వహిస్తున్న తేనేటి విందు కార్యక్రమానికి క్రైస్తవ కుటుంబ సభ్యులందరూ హాజరై విజయవంతం చేయాలని మంత్రి ఫరూక్ పిలుపునిచ్చారు

## పంటల భీమా పై అవగాహన కల్పిస్తున్న అగ్రికల్చర్ అసిస్టెంట్లు.

**రబీలో రైతులు సాగు**
**చేసిన పంటలను రైతు సేవాకేంద్రాలలో నమోదు చేసుకోండి.**



**బేతంచెర్ల డిసెంబర్ 20 పల్లె వెలుగు )** బేతంచెర్ల మండలంలోని ఆర్ఎస్ రంగాపురం, మరియు గొర్మానుకొండ గ్రామాల విలేజ్ అగ్రికల్చర్ అసిస్టెంట్స్ యశోద,సురేష్ లు శుక్రవారం నాడు రబీ సీజన్ లో వేసిన శనగ, జొన్న, మినుము,ఉల్లి తదితర పంటలకు రైతులే భీమాను ఈ నెల 31వ తేదివరకు చెల్లించు కొను అవకాశం ఉన్నదని అన్నారు. రైతులు ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలని తెలిపారు. రైతులకు పంటనష్టం జరిగినా, కంది పంటను ప్రభుత్వ ధరకు అమ్ముకొను సౌఖర్యం పొందాలన్నా, తప్పని సరిగా పంటలను రైతు సేవా కేంద్రం లో నమోదు చేసుకోవాలని రైతులకు తెలిపారు. బేతంచెర్ల మండల వ్యవసాయ అధికారి జి. కిరణ్ కుమార్ సూచనలతో, అగ్రికల్చర్ అసిస్టెంట్లు రంగాపురం గొర్మానుకొండ గ్రామాలలోని, రైతులకు అవగాహన కల్పించడం జరిగింది.

## ఘనంగ అష్టోత్తర శత కలశ క్షీరాభిషేకం



**నంద్యాల ప్రతినిధి. డిసెంబర్ 20 . పల్లె వెలుగు :**పవిత్రమైన ఈ ధనుర్మాసంలో

ఐదవ రోజైన శుక్రవారం నాడు భగవత్ సేవా సమాజ్ వారి ఆధ్వర్యంలో,

ప్రధాన అర్చకులు శ్రీకాంత్ అర్చకత్వంలో

"అష్టోత్తర శత కలశ క్షీరాభిషేకం నిర్వహించారు. ఈ కార్యక్రమమునకు శ్రీమాన్ డాక్టర్ దీవిహయగ్రీవాచార్యులు వాక్యాతగా ఉండి ఈ అభిషేకం ఎందుకు చేయవలెను, ఎప్పుడు చేయవలెనని వచ్చిన భక్తులందరికీ విశేషముగా వివరించడం జరిగినది. ముందుగా శ్రీవారికి పంచామ ృత అభిషేకం జరిగినది, తదుపరి 108 కలశములు పెట్టి దానిలో సుగంధ ద్రవ్యముల నీరు, పాలు నింపి అర్చకులు వేద మంత్రములతో ఆ కలశములను పూజించి తదుపరి ఆ కలశముల నీరు మూలవిరాట్ అయిన శ్రీ వేంకటేశ్వర స్వామి వారికి అభిషేకం చేయడం జరిగినది.

అలాగే మూలవిరాట్ స్వామి వారికి విశేష పుశాభిషేకం నిర్వహించారు. లోక కళ్యాణార్థం ఇటువంటి సేవలు శ్రీవారికి చేయడం ఎంతో మంచిదని "శ్రీ దీవి హయగ్రీవాచార్యులు " వివరిం చారు. కార్యక్రమం అనంతరం భక్తులందరికీ శ్రీ భగవత్ సేవా సమాజ పాలకవర్గం వారు తీర్థ ప్రసాదములు అందజేయడం జరిగినది.

## కేంద్ర మంత్రి అమిత్ షాను మంత్రివర్గం నుంచి తప్పించాలి.

**ఏఐకేఎం జిల్లా నాయకులు వెంకటేశ్వర్లు.**



**నందికొట్కూరు డిసెంబర్ 20 పల్లె వెలుగు**

కేంద్ర మంత్రి అమిత్ షా భారత రాజ్యాంగ నిర్మాత డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ పై చేసిన అనుచిత వ్యాఖ్యలను నిరసిస్తూ ఏఐకేఎం జిల్లా నాయకులు పిక్కిలి వెంకటేష్ ఆధ్వర్యంలో పట్టణంలో శుక్రవారం నిరసన కార్యక్రమం చేపట్టారు. ఈ సందరరేగా వారు కేంద్ర మంత్రి అమిత్ షా చిత్రపటాలను దగ్ధం చేశారు. అనంతరం జిల్లా నాయకులు పిక్కిలి వెంకటేశ్వర్లు మాట్లాడుతూ భారత రాజ్యాంగ నిర్మాత డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ పీడిత వర్గాల కోసం తన జీవితాన్ని అంకితం చేసిన మహనీయుని కించపరుస్తూ మాట్లాడడం సరికాదన్నారు. అనుచిత వ్యాఖ్యలు చేసిన కేంద్రమంత్రి అమిత్ షాను మంచి వర్గం నుంచి తొలగించడంతోపాటుగా పార్లమెంటు సభ్యత్వంలో రద్దు చేయాలని వారి డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో మహిళా నాయకురాలు ఎస్ బిబి, లక్ష్మీదేవి, నాయకులు షేక్షావలి, సోమన్న, మస్తాన్వలి, కేశాలు, శ్రీనివాసులు తదితరులు

## పురుగుమందుల దుకాణాలు తనిఖీ....

**నాలుగు లక్షల విలువగల పురుగుల మందులు**
**అమ్మకాలు నిలుపుదల...**



**వెలుగోడు డిసెంబర్ 20 పల్లె వెలుగు :** వెలుగోడు పట్టణంలో ఎరువులు పురుగుమందుల దుకాణాలను మండల వ్యవసాయ అధికారి పవన్ కుమార్ ఆకస్మికంగా తనిఖీ చేశారు. శ్రీ సాయి లక్ష్మి ఫర్టిలైజర్స్ అండ్ పెస్టిసైడ్స్, శ్రీ వీరబ్రహ్మేంద్ర స్వామి ఫర్టిలైజర్స్ అండ్ పెస్టిసైడ్స్, స్టార్ అగ్రో ఏజెన్సీస్ దుకాణాల రిజిస్టర్లు రికార్డులు బిల్ బుక్కులు ఏవో పరిశీలించారు. వారు మాట్లాడుతూ ప్రభుత్వం నిర?యించిన ధరలకే ఎరువులు, పురుగు మందులు అమ్మాలని, ఎరువులను అధిక ధరలకు అమ్మితే కఠిన చర్యలు తీసుకోవడంతో పాటు షాపు లైసెన్సును రద్దు చేస్తామన్నారు. ఎరువుల దుకాణం ముందు సూచిక బోర్డును ఏర్పాటు చేసి స్టాక్ వివరాలను బోర్డుపై రోజువారి వివరాలు ఉంచాలన్నారు. పురుగుమందుల రిజిస్టర్లో సక్రమంగా నిర్వహించాలని, బయో మందులు అమ్మకాలు జరపడానికి జి2 జి3 కచ్చితంగా ఉండాలని ఏవో హెచ్చరించారు.

శ్రీ వీరబ్రహ్మేంద్ర ఫర్టిలైజర్స్ పురుగుల మందు దుకాణంలో రిజిస్టర్లు సక్రమంగా నిర్వహించనందుకు 4 లక్షల విలువ చేసే 912 కేజీల పురుగుల మందుల అమ్మకాలు ఏవో నిలుపుదల చేయడమైనది. ఈ కార్యక్రమంలో ఏవోతో పాటు వ్యవసాయ విస్తరణ సిబ్బంది రామక ృష? నాగలింగం తదితరులు పాల్గొన్నారు.

## ఆటలతో ఉజ్వల భవిష్యత్తు




**కొత్తపల్లి: డిసెంబర్ 20 (నంది పత్రిక) పల్లె వెలుగు** ఆటలతో ఉజ్వల భవిష్యత్తు ఉంటుందని సర్పంచు కలబండి మారెన్న అన్నారు. శుక్రవారం మండల పరిధిలోని ఎం. లింగాపురం గ్రామంలో క్రిస్మస్ పండుగ సందరరేగా శ్రీశైలం, నందికొట్కూరు నియోజకవర్గాల స్థాయిలో క్రికెట్ టోర్నమెంట్ నిర్వహించారు. ఈ సందరరేగా ఆయన మాట్లాడుతూ యువతకు ఆటలలో ఉత్తమ ప్రతిభ కనపరిస్తే మంచి భవిష్యత్తు ఉంటుందన్నారు. గ్రామంలో క్రిస్మస్ పర్వదినం సందరరేగా ఉషోదయ యూత్ ఆధ్వర్యంలో రెండు నియోజకవర్గాలకు క్రీడాపోటీలు నిర్వహించామన్నారు. ఇందులో పాల్గొని గెలిచిన జట్టులకు మొదటి బహుమతి రూ. 20వేలు, రెండవ బహుమతి రూ. 10వేలు ఇవ్వనున్నామన్నారు. కార్యక్రమంలో ఆర్గనైజర్లు యం.రవి, జి.చిన్న, దాసులు, క్రీడాభిమానులు పాల్గొన్నారు.



## నాటు సార తయారీ మానుకోకపోతే కఠిన చర్యలు తప్పవు.

**2000 లీటర్ల బెల్లం ఊట ధ్వంసం.**
**ఎక్సైజ్ సీఐ రామాంజనేయులు.**

**నందికొట్కూరు డిసెంబర్ 20( పల్లె వెలుగు** నడుసార తయారు చేసిన విక్రయించిన అలాంటి వారిపై చట్టపరమైన కఠిన చర్యలు తప్పవని ఎక్సైజ్ రామాంజనేయులు హెచ్చరించారు. శుక్రవారం పట్టణంలోని నీలి షికారి పేటలో జిల్లా ఎక్సైజ్ డిప్యూటీ కమిషనర్ శ్రీదేవి, ఎక్సైజ్ అధికారి రవికుమార్ సూచనల మేరకు నరసారా తయారీ స్థావరాలపై ఆకస్మిత దాడులు కొనసాగించారు. ఈ దాడుల్లో నాటుసార తయారుకి సిద్ధం చేసిన 2000 లీటర్ల బెల్లం ఊట డ్రమ్ములను సీఐ రామాంజనేయులు తెలిపారు. అనంతరం నందికొట్కూర్ ఎక్సైజ్ సిఐ రామాంజనేయులు, ఆత్మకూరు సిఐ కిషోర్ నాటు సారా వల్ల కలిగే దుష్పరిణామాలు గురించి, చట్టాలపై ప్రజలకు వారు అవగాహన కల్పించారు. ఈ కార్యక్రమంలో ఎక్సైజ్ హెడ్ కానిస్టేబుల్స్ శంకర్ నాయక్, పద్మనాభం, క ృప వర కుమారి, రాజు, కానిస్టేబుల్స్ రామక ృష?డు, తిక్కయ్య, క ృష?డు, రామచంద్రుడు, మధు, ప్రసాద్, సుధీర్ తదితరులు పాల్గొన్నారు.



## వడ్డీలు గుంజుతూ వ్యాపారాలు కొనసాగిస్తూ వారిపై చర్యలు తీసుకోవాలి



**నంద్యాల ప్రతినిధి. డిసెంబర్ 20 . పల్లె వెలుగు ):**నంద్యాలలో వైసిపి టిడిపి రెండో క్యాటగిరి నాయకులు గంజాయి అమ్ముతూ పట్టుబడి జైలు పాలు కావడం సిగ్గుచేటైన విషయం నంద్యాల ఆవాజ్ జిల్లా కార్యదర్శి మస్తాన్ వలి అన్నారు. ఒక వైపు రాష్ట్ర ముఖ్యమంత్రి హెూం మంత్రి గంజాయిని అమ్మే వారి పైన పీడీ యాక్ట్ పెట్టమని హెచ్చరికలు పోలీసులకు తెలియజేస్తున్నారు .అంటే నంద్యాల ప్రజలు సిగ్గుతో తలవంచుకునే పరిస్థితి వచ్చింది. యువతను చెడు అలవాట్లకు లోను చేసి వారికి అప్పులు ఇప్పించి వడ్డీలు గుంజుతూ వ్యాపారాలు కొనసాగిస్తూ లాభాలు అర్పించుతూ ఉన్న ఇటువంటి వారి పైన ఆయా పార్టీల నాయకులు చర్యలు తీసుకోవాలి ఒకవేళ నాయకుల కూడా తెలిసి జరిగితే అంతకన్నా ప్రమాదము ఉండదు. మీరు అరెస్టు పైన చంద్రబాబు జగన్ మోహన్ రెడ్డి ఏ విధంగా స్పందిస్తారో గమనించాలని ప్రజలు ఆలోచిస్తున్నారు. ఒకవేళ పట్టుబడిన వైసిపి టిడిపి కార్యకర్తలు వేరే కేసులో బదులుగా గంజాయి కేసు పెట్టింటే కోర్టులో పోలీస్ అధికారుల పైన అక్రమ కేసులు బనాయించారు అని న్యాయవాదులతో కేసు వేయవచ్చు ఏ విషయం ఆ అగ్ర నాయకులు తెలియజేయాలని ప్రజలు ఎదురుచూస్తున్నారని ఆవాజ్ జిల్లా కార్యదర్శి ఎస్ మస్తాన్వలి తెలిపారు. ఇప్పటికే డబ్బు కొరకు ఉభయ పార్టీల వారు ఇసుక మట్టి భూములు కబ్జా దందాలు చేస్తూ ప్రజలను భయభ్రాంతులకు గురి చేస్తున్నారు .అలాగే ఉద్యోగాలన్నిపంతో కూడా లక్షలు అర్థిస్తున్నారు .తల పగులు కట్టుకోవడానికి ఏరా అయినా ఒకటే అన్న విధంగా ఉంది అని చర్చ నందాలలో జరుగుతుంది అని తెలియజేస్తున్నాను .

# పోలీస్ నియామక ఉచిత శిక్షణ శిబిరాన్ని సద్వినియోగం చేసుకోవాలి,





## డిఎస్పి రామంజి నాయక్, సమాజానికి సేవలందించే పోలీసు శాఖపై మరింత దృష్టి సారించాలి, డీఎస్పీ రామాంజి నాయక్, పోలీస్ శాఖ ఆధ్వర్యంలో శిక్షణఏర్పాటుఅభినందనీయం,

**ఆత్మకూరు డిసెంబర్ 20 పల్లె వెలుగు** ఆత్మకూర్ డివిజన్ పరిధిలోని నిరుద్యోగ యువత కోసం పోలీస్ శాఖ ఆధ్వర్యంలో ఏర్పాటుచేసిన పోలీసు నియామక ఉచిత శిక్షణ శిబిరాన్ని సద్వినియోగం చేసుకొని బంగారు భవిష్యత్తుకు బాటలు వేసుకోవాలని డి.ఎస్.పి రామాంజి నాయక్ అన్నారు,


శుక్రవారం పట్టణంలోని ప్రభుత్వ బాలుర ఉన్నత పాఠశాల మైదానంలో సీఐ రాము ఆధ్వర్యంలో పోలీసు నియామక ఉచిత శిక్షణ కార్యక్రమాన్ని ఏర్పాటు చేయగా ముఖ్య అతిథులుగా డిఎస్పి రామాంజి నాయక్ హాజరై ప్రారంభించారు, ఈ సందర్భంగా డి.ఎస్.పి మాట్లాడుతూ నిరుద్యోగ యువత ఉపాధి లేక వ్యాసనాలకు బానిసలై బంగారు భవిష్యత్తును నాశనం చేసుకుంటున్నారని అలాంటి యువతను సన్మార్గంలో నడిపించి పోలీస్ శాఖలో ఉద్యోగం పొందేందుకు అవసరమైన శిక్షణను ఇచ్చేందుకు సీఐ రాము ముందుకు రావడం అభినందనీయమని అన్నారు, ఈ శిక్షణను యువత ప్రతి ఒక్కరు సద్వినియోగం చేసుకొని పోలీస్ శాఖలో ఉద్యోగాలు పొందాలని ఆకాంక్షిస్తున్నామన్నారు, పోలీసు అంటే సమాజానికి చక్క భరించే సేవకుడని సమాజ సేవలో భాగస్వాములై కావాలని కోరారు, డివిజన్స్ స్థాయిలో యువతను సన్మార్గంలో నడిపించేందుకు పోలీస్ శాఖ ఉచిత శిక్షణను నిర్వహిస్తూ యువత ప్రోత్సహించడం పట్ల ప్రజలు ఆర్య వ్యక్తం చేస్తూ షభాష్ పోలీస్ అంటూ సెల్యూట్ చేస్తున్నారు, ఈ కార్యక్రమంలో ఎస్సై వెంకట నారాయణ రెడ్డి సిబ్బంది వ్యాయోమ ఉపాధ్యాయులు యువత తదితరులు పాల్గొన్నారు,

# సీ.ఎస్.ఐ, . సంఘములో ఘనంగా సెమీ క్రిస్మస్ వేడుకలు



**పాములపాడు డిసెంబర్ 20 పల్లె వెలుగు** :-మండల కేంద్రం లో ఉన్నటువంటి సి ఎస్ ఐ సంఘములో రెవరెండ్. వేల్పుల. ప్రసాద్ బాబు గారి ఆధ్వర్యంలో సెమీ క్రిస్మస్ వేడుకలు చాలా గొప్పగా ఘనంగా జరిగాయి.ఈ ప్రార్ధన కార్యక్రమం లోప్రసాద్ బాబు గారు దైవసందేశం ఇస్తూ మనకోసం మన పిల్లల కోసం యేసుక్రీస్తు ప్రభుల వారు ఆయన మానవరూపంలో ఈ భూలోకం లో మన కోసం జన్మించారు. ఆయన ప్రేమ, కరుణ, ద్వారానే మానవాళికి ఆనందం, నింపిన యేసుక్రీస్తు జీవితం అందరికి ఆదర్శప్రాయంగా, ఏసుక్రీస్తు జన్మదిన పర్వదినాన్ని, ప్రజలంతా ప్రతి ఒక్కరి కుటుంబం లో ఆనందం నింపడానికి, శత్రువుల సైతం మంచి ప్రవర్తనతో, మారుమనస్సు పొంది, ప్రతి ఒక్కరూ నిత్య పరలోక రాజ్యానికి, వారసులం కావాలి అని రెవరెండ్. వేల్పుల ప్రసాద్ బాబు గారు శాంత కుమారి.పాస్టర్ అమ్మ గారు దేవుడు పాటలతో దేవుడు మహిమపరచారు. మరియు యోనా. పాస్టర్,గారు దైవ సందేశం ఇచ్చారు. ప్రతి ఒక్కరూ దేవునికి వారసులం కావాలి చెడు పనులు వదిలేసి మారు మనసు కలగాలి.ప్రతి ఒక్కరి గుండెల్లో యేసుప్రభూ చేర్చుకోవాలి. అందరూ పరలోక రాజ్యానికి వారసులం కావాలి అని యోనా, పాస్టర్లు వివరించారు.,మరియు అంతేకాకుండా ప్రార్థన కి వచ్చిన చంద్రశేఖర్, క ృపాకర్ పాస్టర్ లకు,గారిని పూలదండలు వేసి,శాలువాలతో, సన్మానించడం జరిగింది. అంతే కాకుండా వచ్చిన ముఖ్య అతిధులకు కూడా సన్మానం చేయడం జరిగింది..ఈ కార్యక్రమం లో పిల్లలతో దేవుడు నీ పాటలతో, దేవుని న ృత్యం లతో చక్కటి,యేసేపు, లూకా గారి,సంగీత బ ృందం తో మరియు దేవుడు కి మహిమ కరముగా జరిపించింబడ్డాయి. అంతే కాకుండా సి ఎస్ ఐ, సంఘములో సంఘ పెద్ద మనుషులు, సండే స్కూల్ టీచర్, అనురాధ, మరియు కలబండి, విజయ భాస్కర్, కలబండి, బాలరాజు, రఘు, మరియు కలబండి యూత్. నాగరాజు గారి ఆధ్వర్యంలో అదుతేంగాచేసిన పరిచర్యలో వాడబడటం, మరియు మాల మహానాడు జాతీయ అధ్యక్షులు నల్లమల్ల అబ్రహం,మరియు నంద్యాల జిల్లా కార్యదర్శి, కలబండి. అంకన్న. మరియు వచ్చిన వారందరికీ ప్రేమ విందు పెట్టడం జరిగింది.సంఘము విశ్వాసులు, పెద్దలు కలిసి సెమీ క్రిస్మస్ వేడుకలు విజయవంతంగా జరిగాయి.

# భూ సమస్యలు పరిష్కరించుకోవాలి



**జూపాడుబంగ్లా డిసెంబర్ 20 పల్లె వెలుగు** భూ సమస్యలు పరిష్కారానికే రెవెన్యూ సదస్సులు నిర్వహిస్తున్నట్లు తాసిల్దార్ చంద్రశేఖర్ నాయక్ తెలిపారు. మండల పరిధిలోని తుడిచెర్ల గ్రామంలో రెవెన్యూ సదస్సులు నిర్వహించారు. ఈ సందర్భంగా తాసిల్దార్ మాట్లాడుతూ భూ సమస్యలకు సంబంధించిన అన్ని రికార్డులు రెవెన్యూ సదస్సులో అందుబాటులో ఉంచుతున్నట్లు తెలిపారు. రైతులు భూ సమస్యలపై అర్జీలు అందజేసే తమ సమస్యలను పరిష్కరించుకోవాలన్నారు. టిడిపి ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన తర్వాత రైతులు పడుతున్న ఇబ్బందులను ద ృష్టిలో ఉంచుకొని ఈ సదస్సు ద్వారా శాశ్వత పరిష్కారానికి చర్యలు చేపడుతున్నామని చెప్పారు. అదేవిధంగా సర్వే నెంబర్లు భూ విస్తీర?ంలో తేడాలు వచ్చిన రైతులు దరఖాస్తులు చేసుకుంటే వారిని పరిశీలించే చర్యలు తీసుకుంటామన్నారు. భూ సమస్యకు సంబంధించిన రైతుల నుండి ఐదు అర్జీలు స్వీకరించడం జరిగింది. ఆరవ రెవెన్యూ సదస్సులో మొత్తం అర్జీలు 54 వివిధ రకాల భూ సమస్యలకు సంబంధించినవి అన్నారు. ఈ కార్యక్రమంలో గ్రామపంచాయతీ సర్పంచ్ బాలమదిలేటి డిప్యూటీ తాసిల్దారులు పి సత్యదీప్ ,సర్వేర్ డి అతీఫ్, వీఆర్వోలు ప్రవీణ్, సాయిబాబా ,గ్రామ సర్వేలు బాలుడు, కిషోర్, రైతులు తదితరులు పాల్గొన్నారు.

# అమిత్ షా వ్యాఖ్యలపై నిరసన

**జూపాడుబంగ్లాడిసెంబర్ 20 పల్లె వెలుగు** భారత రాజ్యాంగ నిర్మాత పై చేసిన వ్యాఖ్యలకు భారతదేశ ప్రజలకు అంబేద్కర్ వాదులకు కేంద్ర మంత్రి అమిత్ షా పార్లమెంటు సభ్యత్వం రద్దు చేయాలి అన్నారు . ఈ సందర్భంగా సిపిఎం మండల కన్వీనర్ కర? మాట్లాడుతూ అంబేద్కర్ ఈ దేశానికి రాజ్యాంగాన్ని అందించిన గొప్ప మహానుభావుడు ఈరోజు ప్రతి ఒక్కరు స్వేఛగా మాట్లాడుతూ,స్వేఛగా తిరుగుతున్నారంటే అంబేద్కర్ యొక్క రాజ్యాంగ ఫలితం అన్నారు .అలాంటి మహానుభావుడిని పార్లమెంట్ సాక్షిగా అవహేళన చేస్తూ కేంద్రమంత్రి అమిత్ షా మాట్లాడటం హేయమైన చర్య అన్నారు .బిజెపి ప్రభుత్వం ఒంటెద్దు పోకడతో పరిపాలన చేస్తుందని ప్రజలను గౌరవించి ప్రజాస్వామ్యాన్ని కాపాడుదామనే ఆలోచన లేదన్నారు. రాజ్యాంగం , ప్రజాస్వామ్యం అన్న విలువ లేదన్నారు. మన దేశంలో ఎంతోమంది నోరులేని వారికి అభాగ్యులకు అంబేద్కర్ కొన్ని హక్కులు ఇచ్చారు. నేడు రాజ్యాంగానికి తూట్లు పొడుస్తున్న బిజెపికి వ్యతిరేకంగా ప్రజలు పోరాటం చేయాలని అంబేద్కర్ వాదులు,పూలే వాదులు, ఇలాంటి వారిపైన నిరసనలు తెలపాలని కోరారు.ఈ కార్యక్రమంలో శ్రీనివాసులు, స్వాములు, గఫూర్, రవి,దాసు,శేఖర్, ప్రభాకర్, తదితరులు పాల్గొన్నారు.



# కళ్యాణి డ్యామ్ నీటి మట్టాన్ని పరిశీలించిన కమిషనర్ ఎన్.మౌర్య





**తిరుపతి చీఫ్ బ్యూరో డిసెంబర్ 20 పల్లె వెలుగు** తిరుపతి నగరానికి త్రాగునీరు అందించే కళ్యాణి డ్యామ్ నందు నీటి మాట్టాన్ని నగరపాలక సంస్థ కమిషనర్ ఎన్.మౌర్య శుక్రవారం ఇంజినీరింగ్ అధికారులతో కలసి పరిశీలించారు. కళ్యాణి డ్యామ్ 900 ఎం.సి.ఎఫ్.టి. సామర్థ్యం కలిగి ఉందని, ప్రస్తుతం 310 ఎం.సి.ఎఫ్.టి. ల నీటిమట్టం ఉందని, ఇన్ ఫ్లో , ఔట్ ఫ్లో తదితర విషయాలను ఇంజినీరింగ్ అధికారులు కమిషనర్ కు వివరించారు. ఈ సందర్భంగా కమిషనర్ మాట్లాడుతూ నగరంలోని ప్రజలకు త్రాగునీటి ఇబ్బందులు రాకుండా చూడాలని అన్నారు. ప్రస్తుతం ఉన్న నీరు ఆరు, ఏడు నెలల వరకు సరఫరా అయ్యే అవకాశం ఉందని అన్నారు. వర్షపునీరు పెద్ద ఎత్తున కళ్యాణి డ్యామ్ కు చేరితే ప్రజలకు ఇబ్బందులు ఉండవని అన్నారు. కళ్యాణి డ్యామ్ నుండి నీరు సరఫరా అయ్యే పైప్ లైన్లు ఎప్పటికప్పుడు పరిశీలించాలని, ఎక్కడ నీరు వ ృధా కాకుండా చూడాలని అన్నారు. ఎక్కడైనా పైప్ లైన్ మరమ్మత్తులు ఉంటే చేయించాలని అధికారులను ఆదేశించారు. కమిషనర్ వెంట మునిసిపల్ ఇంజినీర్ గోమతి, డి.ఈ. మధుకుమార్, తదితరులు ఉన్నారు.

# పిన్నాపురంలో రెవెన్యూ సదస్సులు,



**ఆత్మకూరు డిసెంబర్ 20 పల్లె వెలుగు** ప్రజల రైతుల భూ సమస్యలనుపరిష్కరించేందుకు మండలంలోని పిన్నాపురం గ్రామాల్లో రెవెన్యూ సదస్సులను నిర్వహించినట్లు తహశీల్దార్ రత్న రాధిక తెలిపారు, శుక్రవారం మండలంలోని పిన్నాపురం గ్రామంలో రెవిన్యూ సదస్సులను నిర్వహించగా రికార్డ్ ఆఫ్ రైట్స్ కోసం 4, దరఖాస్తులు వచ్చినట్లు తెలిపారు,

ఈ సందర్భంగా తహశీల్దార్ మాట్లాడుతూ రైతులు ప్రజలకు సంబంధించిన భూ సమస్యలు పరిష్కరించేందుకు ప్రభుత్వం రెవిన్యూ సదస్సులను శ్రీకారం చుట్టిందని ప్రతి ఒక్కరూ సద్వినియోగం చేసుకొని భూ సమస్యలు పరిష్కరించుకోవాలన్నారు, పట్టాదారు పాస్ పుస్తకం పేరు మార్పు రాస్తా పంచాయతీ తదితర భూ సంబంధిత సమస్యలు ఏవైనా ఉంటే రెవెన్యూ సదస్సులో దరఖాస్తు చేసుకోవాలని వాటిని పరిశీలించి పరిష్కరిస్తామని అన్నారు, సదస్సులలో డిప్యూటీ తహశీల్దార్ ఆంజనేయులు, మండల సర్వేయర్ రాజశేఖర్, రెవెన్యూ సిబ్బంది రైతులు తదితరులు పాల్గొన్నారు, ,

# రైతులు రసాయన ఎరువుల వాడటం తగ్గించాలి

### -వ్యవసాయ శాఖ అధికారులు-:



**పాములపాడు డిసెంబర్ 20 పల్లె వెలుగు** రైతులు రసాయన ఎరువులు వాడుకొని తగ్గించాలని వ్యవసాయ అధికారులు తెలిపారు శుక్రవారం పాములపాడు మండలం ఎర్రగూడురు గ్రామంలో రబి పొలంబడీ కార్యక్రమం నిర్వహించారు . ఈ కార్యక్రమంలో జిల్లా జలవనరుల కేంద్రం, నంద్యాల వ్యవసాయ అధికారి హేమలత గారు మాట్లాడుతూ పొలంబడి ఒక ముఖ్య ఉద్దేశం చెప్పడం జరిగింది. ప్రక ృతి లో లభించే ఉత్పత్తుల ద్వారనె వ్యవసాయం చేయడం శ్రేయస్కరమని చెప్పారు. రసాయనిక ఎరువులును నిరీ?త మోతాదులోనే వాడాలని రైతులకు తెలిపారు పాములపాడు మండల వ్యవసాయ అధికారి, ఎం పీ. పనిశ్వర్ రెడ్డి మాట్లాడుతూ రసాయనిక మందులు గాని రసాయనిక ఎరువులు గాని తగ్గించి వ్యవసాయం చేయాలని కోరారు పసుపు రంగు, తెలుపు మరియు నీలి రంగు అట్టలు ఎకరానికి ఒక్కొక్కటి నాలుగు అమర్చాలని అన్నారు జరిగింది. దీని ద్వారా దోమ ఉద ృత తగ్గే అవకాశం ఉందని తెలిపారు. పొలంలో పంగళ కర్రలు పెట్టాలని చెప్పడం తెలిపారు. ఈ కార్యక్రమంలో ఎర్ర గూడూరు వ్యవసాయ సహాయకులు సాజిద్ భాష మరియు రైతులు పాల్గొన్నారు.

# దేశ ప్రజలకు కేంద్రమంత్రి అమిత్ షా క్షమాపణ చెప్పాలి.




**నందికొట్కూరు డిసెంబర్ 20 పల్లె వెలుగు** భారత రాజ్యాంగ నిర్మాత డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ పై కేంద్ర హోం శాఖ మంత్రి అమిత్ షా చేసిన అనుచిత వ్యాఖ్యలు సరికాదని తక్షణమే దేశ ప్రజలకు క్షమాపణ చెప్పాలని సిపిఐ జిల్లా కార్యవర్గ సభ్యులు వి రఘురామమూర్తి, పట్టణ అధ్యక్షులు శ్రీనివాసులు డిమాండ్ చేశారు. శుక్రవారం నందికొట్కూరు పట్టణంలోని స్థానిక అంబేద్కర్ విగ్రహం చెంత సిపిఐ,ఏఐటీయూసీ, ఏఐఎస్ఎఫ్ ఆధ్వర్యంలో మహనీయులు అంబేద్కర్ పై కేంద్ర మంత్రి అమిత్ షా చేసిన అనుచిత వ్యాఖ్యలు నిరసిస్తూ నిరసన కార్యక్రమాన్ని చేపట్టారు. ఈ కార్యక్రమంలో ఏఐఎస్ఎఫ్ నాయకులు మహానంది, దినేష్,వినోద్ తదితరులు పాల్గొన్నారు.

# ప్రభుత్వ ఆసుపత్రిలో మెరుగైన వైద్య సేవలు అందించండి





## -జిల్లా కలెక్టర్ రాజకుమారి గణియా

**నంద్యాల ప్రతినిధి. డిసెంబర్ 20 . పల్లె వెలుగు** ):గర్భిణీ స్త్రీలు ప్రభుత్వ ఆసుపత్రిల్లోనే డెలివరీ అయ్యేలా ప్రత్యేక శ్రద్ధ తీసుకోవాలని జిల్లా కలెక్టర్ జి. రాజకుమారి వైద్యాధికారులను ఆదేశించారు. శుక్రవారం కలెక్టర్ ఛాంబర్ లో ప్రాథమిక ఆరోగ్య కేంద్రాలు, కమ్యూనిటీ హెల్త్ సెంటర్ల పనితీరుపై కలెక్టర్ సమీక్ష నిర్వహించారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ జి. రాజకుమారి మాట్లాడుతూ చిన్నచిన్న కారణాలతో గర్భిణీ స్త్రీలను వెనక్కి పంపకుండా ప్రభుత్వ ఆసుపత్రులలో డెలివరీ అయ్యేలా ప్రత్యేక చర్యలు తీసుకోవాలని వైద్యాధికారులను ఆదేశించారు. ప్రభుత్వ ఆసుపత్రులలో పిహెచ్సి, సిహెచ్సి లలో వైద్య సేవలు మెరుగుపడాలని కలెక్టర్ ఆదేశించారు. ఓపి సంఖ్య పెరగడంతో పాటు అన్ని రకాల వైద్య పరీక్షలు నిర్వహించి మందులు ఉచితంగా పంపిణీ చేయాలన్నారు. మాత ృ శిశు మరణాలు సున్నా స్థాయికి చేరుకునేలా వైద్యాధికారులు ప్రత్యేక శ్రద్ధ తీసుకోవాలన్నారు. బాలింతలు, గర్భిణీ స్త్రీలలో పౌష్టికాహారాన్ని పెంచడంతోపాటు రక్తహీనతను అధిగమిచ్చేందుకు స్త్రీ శిశు సంక్షేమ అధికారులను సమన్వయ పరచుకుని ప్రత్యేక చర్యలు తీసుకోవాలని వైద్యాధికారులను ఆదేశించారు. ప్రభుత్వ ఆసుపత్రిలలో ఎన్టీఆర్ వైద్య సేవలు మెరుగుపడేలా అవసరమైన చర్యలు తీసుకోవాలన్నారు. గుండె సంబంధిత చికిత్సలు, ఇంజక్షన్లు ప్రజలకు అందుబాటులో ఉండే విధంగా చర్యలు తీసుకోవాలన్నారు. ప్రభుత్వ ఆసుపత్రుల్లో కాలం చెల్లిన మందులు, ఇతర వ ృధా పరికరాలను టెండర్లు పిలిచి వేలం వేసేందుకు చర్యలు తీసుకోవాలన్నారు. ఈ కార్యక్రమంలో డిఎంహెచ్వో వెంకటరమణ, డిసీహెచ్ఎస్ ఝాన్సీలక్ష్మి... 

# టిడిపి కేంద్ర కార్యాలయంలో గ్రీవెన్స్ లో పాల్గొన్న మంత్రి సవిత





**మంగళగిరి చీఫ్ బ్యూరో డిసెంబర్ 20 పల్లె వెలుగు** టీడీపీ కేంద్ర కార్యాలయంలో శుక్రవారం నిర్వహించిన గ్రీవెన్స్ లో రాష్ట్ర బీసీ సంక్షేమ శాఖ మంత్రి సవిత పాల్గొన్నారు ఈ సందర్భంగా మంత్రి సవిత అర్జీదారుల నుంచి మాజీ ఎమ్మెల్యే పిల్లా గోవిందరావుతో కలిసి మంత్రి సవిత వినతులు స్వీకరించారు అర్జీల్లో అత్యధికంగా భూ సమస్యలు, ఉపాధి అవకాశాలు కల్పించాలని కోరినవేసంబంధిత అధికారులతో ఫోన్ లో మాట్లాడి సమస్యలు పరిష్కారానికి చర్యలు తీసుకోవాలని మంత్రి సవిత ఆదేశించారు

# క్రికెట్ టోర్నమెంట్ కు గౌరు జనార్దన్ రెడ్డి క్రికెట్ కిట్టు వితరణ.




**నందికొట్కూరు డిసెంబర్ 20 పల్లె వెలుగు** క్రిస్మస్ పర్వదినాన్ని పురస్కరించుకొని నందికొట్కూరు పట్టణ ఏబీయం సంఘం ఆధ్వర్యంలో క్రికెట్ టోర్నమెంట్ నిర్వహిస్తున్నట్లు పట్టణ ఏబియం పాలెం టిడిపి సినియర్ నాయకులు నిమ్మకాయల మోహన్ తెలియజేశారు. ఈ క్రికెట్ టోర్నమెంట్ నిర్వహణకు టిడిపి నేత గౌరు వెంకటరెడ్డి , ఎమ్మెల్యే గౌరు చరితమ్మ దంపతుల కుమారుడు యువ నాయకుడు గౌరు జనార్దన్ రెడ్డి అవసరమైన క్రికెట్ కిట్టు ను అందజేసినట్లు వారు తెలిపారు. అడిగిన వెంటనే క్రీడాకారులను ప్రోత్సహించే విధంగా క్రికెట్ టోర్నమెంటుకు క్రికెట్ కిట్టు అందజేసిన గౌరు జనార్దన్ రెడ్డికి వారు క ృతజ్ఞతలు తెలిపారు. ఈ కార్యక్రమంలో టిడిపి నాయకులు ఏబీయం పాలెం టిడిపి వార్డు ఇంచార్జ్ కళాకర్, తెలుగు యువత నాయకులు ప్రేమ్ కుమార్, చిన్న వంశీ, ప్రేమ్ లాల్, మరియు టిడిపి నాయకులు అడివప్ప, ఏబీయం పాలెం యూత్ పాల్గొన్నారు.

# సచివాలయాన్ని ఆకస్మిక తనిఖీ చేసిన . ఎంపీడీవో డి .గోపికృష్ణ



**జూపాడుబంగ్లా డిసెంబర్ 20 పల్లె వెలుగు** మండల పరిధిలోని తాటిపాడు గ్రామ సచివాలయాన్ని ఎంపీడీవో డి. గోపిక ృష? ఆకస్మిక తనిఖీలు నిర్వహించారు. ఈ సందర్భంగా ఎంపీడీవో గోపిక ృష? మాట్లాడుతూ సచివాలయంలోని అన్ని రకాల రికార్డులను పరిశీలించి సంత ృప్తి వ్యక్తం చేయడం జరిగింది. అన్ని శాఖల సమన్వయం చేస్తూ సచివాలయం ఏర్పాటు చేసి పరిష్కరించాలనే ఉద్దేశంతో ప్రతిష్టాత్మంగా ఈ వ్యవస్థను ఏర్పాటు చేయడం జరిగిందని దీనిని విజయవంతం చేయాలన్న ప్రభుత్వ లక్ష్యం నెరవేరాలంటే ప్రతి ఒక్కరూ బాధ్యతగా పనిచేసే ఎప్పటి సమస్యలు అప్పుడే పరిష్కరిస్తూ అంకితభావంతో పనిచేయాలని సూచించారు. సచివాలయ వ్యవస్థ ద్వారా జరుగుతున్న సేవలు, బయోమెట్రిక్ అటెండెన్స్, మూమెంట్ రిజిస్టర్, స్పందన అర్జీలపై జాగ్రత్తగా ఉంటూ విధులు నిర్వహించాలని ఆదేశించారు. అనంతరం అంగన్వాడి సెంటర్-2 లో రికార్డులను పరిశీలించారు. సీసీ రోడ్లు, గ్రామ సచివాలయం నందు ఆధార్ కేంద్రాన్ని తనిఖీ చేయడం జరిగింది. ఈ కార్యక్రమంలో గ్రామ పంచాయతీ సెక్రెటరీ తిప్పన ,సచివాలయ ఉద్యోగస్తులు, అంగన్వాడి టీచర్ తదితరులు పాల్గొన్నారు.



# ఆకాంక్ష జిల్లాల లక్ష్య సాధనకు కృషి చేయాలి..!

**జిల్లా కలెక్టర్ డా. శ్రీధర్**

**26 నుండి కేంద్ర మంత్రి డా. జితేంద్ర సింగ్ జిల్లాలో పర్యటన.**



**కడప, చీఫ్ బ్యూరో డిసెంబర్ 20 పల్లె వెలుగు** కేంద్ర ప్రభుత్వం అమలు చేస్తున్న సంక్షేమ, అభివ ృద్ధి పథకాలను.. జిల్లాలో సమర్థవంతంగా అమలు చేసి.. ఆకాంక్ష జిల్లాల లక్ష్య సాధనకు క ృషి చేయాలని.. జిల్లా కలెక్టర్ డా. శ్రీధర్ అధికారులను ఆదేశించారు. శుక్రవారం ఆకాంక్ష జిల్లాల లక్ష్య సాధనలో భాగంగా.. ఆయా జిల్లాల్లో జరుగుతున్న అభివ ృద్ధి కార్యక్రమాల పురోగతిపై సంబంధిత జిల్లా కలెక్టర్లతో నీతి ఆయోగ్ సీఈవో వీసీ ద్వారా సమీక్షించారు. ఈ కార్యక్రమానికి స్థానిక కలెక్టరేట్ బోర్డు మీటింగ్ హాలు నుండి జిల్లా కలెక్టర్ డా. శ్రీధర్ చెరుకూరి తోపాటు డిఆర్వో విసవేశ్వర నాయుడు, జెడ్పి సీఈవో ఓబులమ్మ హాజరయ్యారువిసి ముగిసిన అనంతరం జిల్లా కలెక్టర్ డా. శ్రీధర్ చెరుకూరి మాట్లాడుతూ.. "నీతీ ఆయోగ్" ఆధ్వర్యంలో కేంద్ర ప్రభుత్వం దేశ వ్యాప్తంగా ఎంపిక చేసిన ఆకాంక్ష జిల్లాల్లో భాగంగా.. వైఎస్ఆర్ జిల్లాలో సామాజిక స్థాయిని.. ఉన్న స్థితి నుండి ఉన్నత స్థితికి తీసుకురావడంలో పురోగమనంలో ఉన్నామన్నారు. సంబందిత శాఖలు అన్ని పారమీటర్లలో 100% లక్ష్యాలను సాధించేందుకు క ృషి చేయాలన్నారు. జిల్లా అధికారులు, సిబ్బంది సమన్వయంతో వైఎస్ఆర్ జిల్లా నిర్దేశిత లక్ష్యాలను పూర్తి చేయాలన్నారు. ఆకాంక్ష బ్లాకుల లక్ష్యసాధనలో భాగంగా సికే దిన్నె, జమ్మలమడుగు మండలాల్లో అన్ని రకాల అభివ ృద్ధి, సంక్షేమ పథకాల అమలు కోసం ప్రత్యేక పర్యవేక్షణ చేయాలన్నారు. ఆకాంక్ష జిల్లా, బ్లాకుల ఆశయ సాధన లక్ష్యాలను సంత ృప్త స్థాయిలో.. సాధించేందుకు ప్రణాళికాబద్ధంగా క్షేత్ర స్థాయిలో క ృషి చేయాలన్నారు. 26 నుండి కేంద్ర మంత్రి డా. జితేంద్ర సింగ్ జిల్లాలో పర్యటన.

యాస్పిరేషన్ లోభాగంగా జిల్లాలో జరుగుతున్న ప్రగతిపై సమీక్షించేందుకు కేంద్ర మంత్రి డా. జితేంద్ర సింగ్ జిల్లాలో పర్యటించనున్నారని.. ఆయన పర్యటనను జిల్లాలో విజయవంతం చేయాలని జిల్లా కలెక్టర్ అధికారులను ఆదేశించారు.

ఈ కార్యక్రమంలో భాగంగా ఈ నెల 26 నుండి 28వ తేదీ వరకు మూడు రోజుల పాటు.. సికే దిన్నె, పెండ్లిమర్రి, జమ్మలమడుగు మండలాల్లో క్షేత్రస్థాయిలో జరిగిన, జరుగుతున్న ప్రగతిని ఆయన పరిశీలిస్తారన్నారు. కేంద్ర మంత్రి పర్యటన కోసం... హెల్త్ అండ్ న్యూట్రిషన్, ఎడ్యుకేషన్, వ్యవసాయం - అనుబంధ రంగాలు, ఆర్థిక రాబడులు - స్కిల్ డెవెలప్ మెంట్, కనీస మౌలిక సదుపాయాల కల్పన.. మొదలైన రంగాల వారీగా జిల్లాలో సాధించిన ప్రగతి నివేదికలను ఆయా శాఖల అధికారులు సిద్ధం చేసుకోవాలని అధికారులను జిల్లా కలెక్టర్ ఆదేశించారు.లి

ఈ కార్యక్రమంలో వ్యవసాయ శాఖ, వైద్య ఆరోగ్యశాఖ, విద్యా శాఖల అధికారులు.. నాగేశ్వర రావు, డా. నాగరాజు, మీనాక్షి, ఐసిడిఎస్ పీడి శ్రీలక్ష్మి, డీఆర్డీఏ పీడి ఆనంద్ నాయక్, సంక్షేమ అనుబంధ శాఖల అధికారులు, మార్కెటింగ్, బ్యాంకింగ్ తదితర అనుబంధ శాఖల అధికారులు హాజరయ్యారు.

# జాతీయ విజేతగా తిమ్మాపురం మోడల్ స్కూల్

**మహానంది డిసెంబర్ 20 పల్లె వెలుగు** - పర్యావరణం,జీవ వైవిధ్యం పట్ల సున్నితమైన ఆలోచనలను సమాజంలో పెంపొందించే లక్ష్యంతో విప్రో సంస్థ ప్రతి ఏటా విప్రో ఎర్తియన్ పేరుతో అందించే జాతీయ అవార్డును ఏపీ మోడల్ స్కూల్ మహానంది సొంతం చేసుకుందని ప్రిన్సిపాల్ లక్ష్మణరావు తెలిపారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ దేశవ్యాప్తంగా అన్ని రాష్ట్రాల ప్రభుత్వ,



ప్రైవేట్ విద్యాసంస్థల నుండి 1550 కి పైగా వచ్చిన ప్రాజెక్టుల నుండి తమ పాఠశాల పంపిన జీవ వైవిధ్యం ప్రాజెక్ట్ కి జాతీయ అవార్డు వరించిందని ఆయన తెలిపారు. వ ృక్ష శాస్త్ర అధ్యాపకురాలు శైలజ పర్యవేక్షణలో విద్యార్థి బ ృందం చేసిన క ృషికి ఈ అవార్డు దక్కిందన్నారు. ఫిబ్రవరిలో జరగనున్న ఈ జాతీయ అవార్డుల ప్రధానోత్సవంలో మొమెంటో,సర్టిఫికెట్ లతో పాటు 50,000 రూపాయల నగదు బహుమతి,ఉచిత విమాన ప్రయాణంను పొందనున్నారు. ఈ విజయాన్ని పలువురు ఉన్నతాధికారులు మరియు సిబ్బంది అభినందించారు.

# జిల్లాలో ఇంతవరకు 254 గ్రామాల్లో రెవిన్యూ సదస్సులు నిర్వహణ..

**ప్రజల నుంచి 2,729 అర్జీలు స్వీకరణ..**

**జాయింట్ కలెక్టర్ పి . ధాత్రిరెడ్డి.**



**ఏలూరు చీఫ్ బ్యూరో,డిసెంబర్,20 పల్లె వెలుగు** ఏలూరు జిల్లాలో 28 మండలాల్లో మొత్తం 665 రెవిన్యూ గ్రామాలుండగా ఇంతవరకు 254 గ్రామాల్లో రెవిన్యూ సదస్సులు నిర్వహించడం జరిగిందని జాయింట్ కలెక్టర్ పి . ధాత్రిరెడ్డి తెలిపారు. జిల్లాలో శుక్రవారం నిర్వహించిన 31 రెవిన్యూ సదస్సుల్లో 1456 మంది పాల్గొని ఆయా సమస్యలపై 307 అర్జీలను అందజేయగా వాటిలో అప్పటికప్పుడే 77 అర్జీలు పరిష్కరించడం జరిగిందన్నారు. రెవిన్యూ సదస్సులలో అందిన విజ్ఞప్తులను 45 రోజులలోగా పరిష్కరించడం జరుగుతుందన్నారు. జిల్లాలో ఇప్పటివరకు నిర్వహించిన 254 గ్రామ రెవిన్యూ సదస్సులకు 11,922 మంది హాజరై 2,729 అర్జీలు అందజేయగా ఇప్పటికే 521 అర్జీలు పరిష్కరింపబడ్డాయన్నారు. రెవిన్యూ సదస్సులు విజయవంతంగా నిర్వహించేందుకు ప్రతీ మండలానికి జిల్లా స్థాయి అధికారిని ప్రత్యేక అధికారిగా నియమించడం జరిగిందన్నారు. జనవరి 8వ తేదీ వరకు ఆయా గ్రామల్లో నిర్వహించే రెవిన్యూ సదస్సులలో ప్రజలు పాల్గొని తమ భూములకు సంబందించిన సమస్యలను తెలియజేసి పరిష్కారం పొందాలన్నారు

# నూజివీడు ఏరియా ఆసుపత్రిని నెంబర్ వన్ ఆసుపత్రిగా తీర్చిదిద్దుతా



**ఏరియా ఆసుపత్రిలో సిటి స్కాన్ ఏర్పాటు, మౌలిక సదుపాయాలు అందిస్తాలి**

**అత్యవసర చికిత్స కోసం వచ్చే వారికి మెరుగైన వైద్య సేవలులి**

**ఇతర ఆసుపత్రులకు రిఫర్ చేయకుండా ఇక్కడే వైద్యమందించేలా వైద్యులు పనిచేయాలి**

**ప్రభుత్వ ఆసుపత్రిలో వైద్యసేవలపై ప్రజల్లో నమ్మకం పెంచేది వైద్య సిబ్బంది పనిచేయాలి**

**కొత్త భవనాన్ని జనవరి,7వ తేదీన ప్రారంభిస్తా- రాష్ట్ర గృహ నిర్మాణ, సమాచార పౌర సంబంధ శాఖా మంత్రి కొలుసు పార్థసారథి**

నూజివీడు చీఫ్ బ్యూరో డిసెంబర్, 20 పల్లె వెలుగు నూజివీడు ఏరియా ఆసుపత్రికి వచ్చే ఏ ఒక్క రోగి ఇబ్బంది పడకుండా అత్యుత్తమ వైద్య సేవలందించేలా నూజివీడు ఏరియా ఆసుపత్రిని ఏలూరు జిల్లాలోనే నెంబర్ వన్ ఆసుపత్రిగా తీర్చిదిద్దేందుకు కృషి చేస్తానని రాష్ట్ర గృహ నిర్మాణ, సమాచార పౌర సంబంధాల శాఖా మంత్రి కొలుసు పార్థసారథి అన్నారు. స్థానిక ఏరియా ఆసుపత్రిలో శుక్రవారం నూజివీడు ఏరియా ఆసుపత్రి అభివృద్ధి కమిటీ సభ్యుల ప్రమాణ స్వీకారోత్సవ కార్యక్రమంలో మంత్రి పాల్గొన్నారు. ఈ సందరరేగా మంత్రి పార్థసారథి మాట్లాడుతూ ప్రభుత్వ ఆసుపత్రులలో వైద్య సేవలపై ప్రజలకు నమ్మకం పెంచేలా పనిచేయాల్సిన బాధ్యత వైద్య సిబ్బందిపై ఉందన్నారు. అత్యవసర చికిత్స కోసం నూజివీడు ఏరియా ఆసుపత్రి కి వచ్చిన ఏ రోగి ని ఇతర ఆసుపత్రులకు పంపకుండా అత్యుత్తమ వైద్య సేవలందించేలా సిబ్బంది పనిచేయాలని, అందుకు అవసరమైన మౌలిక సదుపాయాలు, ఆధునిక వైద్య పరికరాలు అందించేందుకు కృషి చేస్తానన్నారు. ఆసుపత్రికి అవసరమైన సిటి స్కాన్ యంత్రాన్ని ఏర్పాటుకు ప్రతిపాదనలు పంపితే వైద్య ఆరోగ్యశాఖ మంత్రి తో మాట్లాడి మంజూరయ్యేలా చూస్తానని మంత్రి పార్థసారథి చెప్పారు. నూజివీడు నియోజవర్గ పరిధిలో విస్తృతంగా వైద్య శిబిరాలు ఏర్పాటుచేసి ప్రజల వద్దకే వైద్య సేవలు తీసుకువెళ్లాలన్నారు. వైద్య శిబిరాలలో దీరకాలిక వ్యాధులతో బాధపడుతున్న వారికి చికిత్సలు అందించాలన్నారు. ఎన్టీఆర్ వైద్య సేవ లో ఆసుపత్రిలో చేసిన చికిత్సలకు 2. 30 కోట్ల రూపాయలు ప్రోత్సాహకాలు కింద అందాయని, మరిన్ని చికిత్సలు చేసినట్లయితే, ఆ పథకం నుండి వచ్చే ప్రోత్సాహకాలతో ఆసుపత్రికి మరిన్ని వైద్య పరికరాలు, వసతులుకల్పించుకోవచ్చన్నారు. వచ్చే సంవత్సరం ఎన్టీఆర్ వైద్య సేవ చికిత్సల ప్రోత్సాహకాల లక్ష్యాన్ని 6 కోట్ల రూపాయలుగా నిర్దేశించుకుని ఎన్టీఆర్ వైద్య సేవ చికిత్సలు



పెద్దఎత్తున చేయాలన్నారు. నూజివీడు ఏరియా ఆసుపత్రిలో కొత్త భవనం నిర్మించి 7 నెలలు అయినప్పటికీ ఇంకా వినియోగంలోకి తీసుకురవకపోవడంపై అధికారులను మంత్రి ప్రశ్నించారు. ఫినిషింగ్ పనులు ఉన్నాయని ఈ నెలాఖరు నాటికి ప్రారంభానికి సిద్ధం చేస్తామని అధికారులు తెలియజేయడంతో జనవరి, 7వ తేదీన వైద్య ఆరోగ్య శాఖామంత్రితో ప్రారంభోత్సవానికి ఏర్పాట్లు చేయాలని అధికారులను మంత్రి ఆదేశించారు.

ఈ సందరరేగా నూజివీడు ఏరియా ఆసుపత్రి అభివృద్ధి కమిటీ చైర్మన్ గా మంత్రి పార్థసారథి, సభ్యులుగా ఇళయరాజా, ఎం. వెంకట కామేష్, డా. ఝాన్సీరాణి, సబ్ కలెక్టర్ సమరం రాజ్, డా. నాదెండ్ల శ్రీకాంత్, గొల్ల దుర్గ దేవి, మెంబెర్ కన్వీనర్ గా డా. నరేంద్ర సింగ్ ప్రమాణ స్వీకారం చేశారు. అనంతరం ముఖ్యమంత్రి సహాయ నిధి చెక్కులను లబ్దిదారులకు మంత్రి పంపిణీ చేశారు.

కార్యక్రమంలో జిల్లా ఆసుపత్రి సేవల సమన్వయాధికారి డా. పాల్ సతీష్, ఏపి ఎం ఐ డిసి ఈ కె. నాగార్జున, డా. శ్రీనివాసరావు, మునిసిపల్ కమీషనర్ ఆర్. వెంకటరామిరెడ్డి, ప్రభృతులు పాల్గొన్నారు.

# బేతంచెర్ల బైటిపేటలో మినరల్ వాటర్ ప్లాంట్ కు నీటి కనెక్షన్ పై గొడవ.



బేతంచెర్ల డిసెంబర్ 20 పల్లె వెలుగు ). బేతంచెర్ల పట్టణంలోని బైటిపేటలో వాటర్ ట్యాంక్ కు నీటి కనెక్షన్ పై కాలనీవాసులు ఆందోళనకు దిగారు. వివరాల్లోకి వెళ్తే బైటిపేటలో గత కాలం నుండి రైతుల కాలని . ఈ కాలనీలో గత కాలంలో బోరుబావు వేసి, ఆ బోరుబావు నీటిని అక్కడే ఏర్పాటు చేసిన 2 వాటర్ చిన్న ట్యాంకులకు నీరు నింపి బైటిపేట వాసులకు నీటి సదుపాయం కల్పించారు.ప్రస్తుతం ఈ బోరుబావు నీటిని కొత్తగా నిర్మిస్తున్న మినరల్ వాటర్ ట్యాంక్ కు కనెక్షన్ చేయాలని బేతంచెర్ల నగర పంచాయితీ కమిషనర్ హరిప్రసాద్ ఆదేశాలతో సిబ్బంది శుక్రవారం అక్కడికి చేరుకున్నారు. విషయం తెలుసుకున్న బైటిపేట కాలనీ వాసులు పంచాయితీ సిబ్బందిని అడ్డుకున్నారు. మా ఏరియాలో పశువులకు, కాలనీ ప్రజలకు తాగు నీరు అందుబాటులో వుంది. ఈ నీటిని దూరంగా నిర్మితమైన మినరల్ వాటర్ ట్యాంక్ కు,సప్లై చేస్తే మాకు నీటి సమస్య ఏర్పడుతుందని, అందు వల్ల మాకు న్యాయం చేయాలని మహిళలు పెద్ద ఎత్తున ఆందోళనకు దిగారు. మినరల్ వాటర్ ట్యాంకు కు ఇక్కడి బోరుబావు నీరు అక్కడికి తరలించ వద్దని బైటిపేట నివాసితుల సంతకాలతో కూడిన వినతిపత్రం ను కమిషనర్ కు అందించారు. న్యాయం చేయాలని కమిషనర్ ను కోరారు. పోలీసులు సంఘటన స్థలానికి వెళ్లారు. చివరగా బైటిపేట కాలనీ వాసులు కొత్తగా నిర్మించిన మినరల్ వాటర్ ట్యాంక్ దగ్గరే బోరుబావి ఏర్పాటు చేసుకొని వాటర్ ప్లాంట్ ను ప్రారంభించాలని కోరారు.

# శ్రీశైలం లోకకల్యాణం కోసం ఊయల సేవ



శ్రీశైలం . డిసెంబర్ 20 . పల్లె వెలుగు శ్రీశైలంలో లోకకల్యాణం కోసం దేవస్థానం లో శుక్రవారం సాయంత్రం శ్రీస్వామిఅమ్మవార్లకు ఊయలసేవను నిర్వహించనున్నది.ప్రతి శుక్రవారం రోజు మరియు పౌర?మి, మూలా నక్షత్రం రోజులలో ఈ ఊయలసేవ జరిపించ బడుతోంది.ఈ కార్యక్రమంలో భాగంగా ముందుగా లోకకల్యాణాన్ని కాంక్షిస్తూ అర్చకస్వాములు సేవా సంకల్పాన్ని పఠిస్తారు. తరువాత కార్యక్రమం నిర్విఘ్నంగా జరగాలని మహాగణపతిపూజ జరిపించబడుతుంది.అనంతరం ఊయలలో వేంచేబు చేయించిన శ్రీస్వామిఅమ్మవార్లకు శాస్త్రోక్తంగా షోడశోపచార పూజ జరిపించబడుతుంది. తరువాత చివరగా ఊయల సేవ నిర్వహించబడుతుంది.ఊయల సేవను పురస్కరించుకుని శ్రీస్వామిఅమ్మవార్లకు విశేషంగా పుష్పాలంకరణ, పుష్పార్చనలు జరిపించబడుతాయి.పుష్పాలంకరణకు గాను పలుపుష్పాలు వినియోగించడం జరుగుతుంది.

# పర్యావరణ పరిరక్షణ ప్రతిఒక్కరికి బాధ్యత



ఆళ్లగడ్డ ప్రతినిధి డిసెంబర్ 20, పల్లె వెలుగు

పర్యావరణ పరిరక్షణ ప్రతి ఒక్కరి బాధ్యత అని జయశ్రీ గ్యాస్ నిర్వాహకులు గ్యాస్ పుల్లయ్య తెలిపారు. పర్యావరణ సంరక్షణ ప్రయాగరాజ్ కుంభమేళా ఒక సంచి, ఒక కంచం (స్టీల్ ప్లేట్) ఉద్యమం లో భాగంగా శుక్రవారం ఆళ్లగడ్డ విశ్వరూప నగర్ శ్రీ శ్రీ శ్రీ కాళికామాత దేవాలయ కమిటీ సభ్యులు 30 కంచాలు (స్టీల్ ప్లేట్స్) జయశ్రీ గ్యాస్ నిర్వహకులు గ్యాస్ పుల్లయ్య కు అందజేశారు. ఈ సందరరేగా గ్యాస్ పుల్లయ్య మాట్లాడుతూ ప్లాస్టిక్ వాడకం ఆరోగ్యానికి హానికరమని అన్నారు. ఒక సంచి ఒక కంచం ఉద్యమానికి సహకరించి దాతలు సంచులు స్టీల్ కంచాలు అందజేశారనీ, దాతలకు ప్రత్యేక ధన్యవాదాలు తెలియజేశారు. ఈ కార్యక్రమంలో కాళికామాత దేవాలయ కమిటీ సభ్యులు బాణాల గోపాల చారి, వి కృష?మాచారి, కె రామాచారి విశ్వకర్మ, పృథ్వి ఆచారి, నాగరాజు, భాస్కర్ యాదవ్ తదితరులు పాల్గొన్నారు.

# కుష్టిరోగులకు నూతన వస్త్రాలు పంపిణీ



డోన్ . డిసెంబర్ 20 . పల్లె వెలుగు ): నంద్యాల భాను రూరల్ అండ్ అర్బన్ రీసెర్చ్ డెవలప్ మెంట్ సొసైటీ వ్యస్థాపకుడు లయన్ దనాల రవికాంత్ బాబు ఆధ్వర్యంలో క్రిస్మస్ పండుగ సందర్భంగా డోన్ పట్టణం బేతనియ కాలనిలో నివసిస్తున్న కుష్టిరోగులకు నూతన వస్త్రాలు పంపిణీ చేశారు.ఈ కార్యక్రమానికి ఆర్థిక సహాయం చేసిన దాతలు దేవర గుట్టు మాబు బాష, నందం ప్రసాద్ , షద్రక్ , ఓబులేసు , ప్రసన్నకుమారి , భూదేవి గారు, విజయ కుమారి ,లక్ష్మి , మేరీ సలోమి , శాంత కుమారి , వీరికి నా హృదయ పూర్వక ధన్యవాదలు తెలిపారు.ఈ కార్యక్రమానికి ముఖ్య అతిదిగా విచ్చేసిన నందం ప్రసాద్ రైల్వే రిటైర్డ్ కి నూతన వస్త్రాలు పంపిణీ చేశారు.భాను సొసైటీ అధ్యక్షులు లయన్ దనాల రవికాంత్ బాబు మాట్లాడుతూ గత నాలుగు సంవత్సరాలనుండి కుల మతాలకు అతీతంగా దాతలు యొక్క ఆర్థిక సహాయం తో 143 సేవ కార్యక్రమాలు పూర్తి చేయడం జరిగిందని అన్నారు.భాను స్వచ్ఛంద సంస్థ అధ్యక్షులు రవికాంత్ మాట్లాడుతూ

దాతలు మనవత్వం తో ముందుకు వచ్చి వారి వంతు సహాయ సహకారం అందిస్తే మరిన్ని సేవ కార్యక్రమాలు భాను స్వచ్ఛంద సంస్థ నిర్వహించడానికి ముందు ఉంటుంది, అని చెప్పడం జరిగింది.ఈ కార్యక్రమంలో పాల్గొన్న సభ్యులు దనాల సుమ,దనాల అఖిల్, రాముడు తదితరులు పాల్గొన్నారు.

# చట్టాలపై అవగాహన కార్యక్రమం

## సమాన హక్కులతో జీవిస్తాం



పల్లె వెలుగు డిసెంబర్ 20 హ్యాండ్స్ కార్యాలయం నందు ప్రాజెక్టు మేనేజర్ మధు కుమార్, ప్రభుత్వ ఆసుపత్రి సూపర్డెంట్ అనీఫ్ ల ఆధ్వర్యంలో ట్రాన్స్ జెండర్స్ వారికి చట్టాలపై అవగాహన కార్యక్రమం నిర్వహించడం జరిగింది. ఈ కార్యక్రమంలో సిఐ ఇంతియాజ్ భాషా ముఖ్య అతిథిగా పాల్గొన్నారు, ఈ సందరరేగా ఆయన మాట్లాడుతూ ట్రాన్స్ జెండర్స్ కి కూడా సమాజంలో సమానంగా బ్రతికే హక్కులు ఉన్నాయని, చట్టం ప్రతి ఒక్కరికి వర్తిస్తుందన్నారు, సమాజంలో ట్రాన్స్జెంటర్స్ కు ఉన్న హక్కుల గురించి సమాజంలో వారికి గల ప్రాధాన్యత గురించి వివరించారు, ట్రాన్స్ జెండర్స్ కూడా చదువుకుంటూ వివిధ రకాలైనటువంటి ప్రభుత్వ ఉద్యోగాల్లో స్థిరపడ్డారని వారు సమాజానికి ఎంతో సేవ చేస్తున్నారని కావున అందరు గౌరవప్రదమైన జీవితం గడపాలని కోరారు.అనంతరం హిజ్రాల నాయకులైన తులసమ్మ, ముంతాజ్, సోని, కి సన్మానం చేశారు. ఈ కార్యక్రమంలో హాండ్స్ సిబ్బంది మరియు విశ్వరాజు, సరస్వతి, షాజహాన్, సోఫియా, మౌనిక, అఫ్రీన్ , విజయలక్ష్మి, శాంతి తదితర హిజ్రాలు పాల్గొన్నారు.

# సగిలి నిర్మలా దేవికి శుభాకాంక్షలు తెలిపిన టిడిపి నాయకులు

ఆళ్లగడ్డ ప్రతినిధి డిసెంబర్ 20 పల్లె వెలుగు ఆళ్లగడ్డ పట్టణ తెలుగుదేశం నాయకుడు సగిలి శ్రీనివాస్ రెడ్డి సతీమణి సగిలి నిర్మల దేవి రుద్రవరం మండలం తెలుగు గంగా ఆయకట్టు రైతుల నీటి సంఘాల డిస్ట్రిబ్యూటర్ కమిటీ.6 అధ్యక్షులుగా ఏకగ్రీవంగా ఎన్నికైన సందరరేగా శుక్రవారం ఆళ్లగడ్డ పట్టణం సత్రం బజార్ లో వారి నివాసం నందు వారిని కలిసి శుభాకాంక్షలు తెలియజేసిన ఆళ్లగడ్డ పట్టణ తెలుగుదేశం నాయకులు బి.వి భాస్కర్ యాదవ్. వి కృష?మాచారి. కె రామాచారి. మాలిక్ భాష. పాల్గొన్నారు ఈ సందరరేగా నిర్మల దేవి మాట్లాడుతూ నాకు ఈ అవకాశం కల్పించిన ఆళ్లగడ్డ ఎమ్మెల్యే భూమా అఖిలప్రియ కి. ఆళ్లగడ్డ నియోజకవర్గ సీనియర్ నాయకుడు భార్గవ్ రామ్ నాయుడుకి. నియోజకవర్గ యువ నాయకుడు భూమా జగత్ విఖ్యాత్ రెడ్డికి ప్రత్యేక ధన్యవాదములు తెలియజేశారు



# జైలు ను సందర్శించిన జిల్లా న్యాయ సేవాధికార సంస్థ కార్యదర్శి బి.లీలా వెంకట శేషాద్రి రావు



పల్లె వెలుగు డిసెంబర్ 20 రాష్ట్ర న్యాయ సేవాధికార సంస్థ వారి ఆదేశాలమేరకు ఈ శుక్రవారం న జిల్లా న్యాయ సేవాధికార సంస్థ కార్యదర్శి బి.లీలా వెంకట శేషాద్రి, మరియు జైల్ విసిటింగ్ న్యాయవాది ఎం. మాధవస్వామి, డోన్ జ్యూడిషనల్ ఫస్ట్ క్లాస్ జడ్జి ఎస్,జ్యోతి లు డోన్ జైలును సందర్శించారు. ఈ సందరరేగా అక్కడ ఉన్నటువంటి ఖైదీల వివరాలను జైలు అధికారులను అడిగి తెలుసుకున్నారు. మరియు వారికి అందించే భోజన సదుపాయాలను స్వయంగా పరిశీలించారు. అనంతరం ఖైదీలకు ఉచిత న్యాయసేవల గురించి వివరించారు. ఈ మేరకు 70 సంవత్సరాలు పైబడిన మరియు ప్రాణాంతక అనారోగ్య ఖైదీల వివరాలను అడిగి తెలుసుకున్నారు. ఖైదీలతో మాట్లాడటానికి వచ్చే వారి కుటుంబ సభ్యులతో మాట్లాడే సమయాన్ని ఎంత వరకు కేటాయిస్తున్నారన్న, వివరాలను పరిశీలించారు.అనంతరం ఖైదీల హాజరు పట్టికను పరిశీలించి, ఖైదీలకు ఏదైనా సమస్య వస్తే సంబంధిత మండల న్యాయ సేవ కమిటీ, ఆశ్రయించాలని తెలియజేశారు. వంట గది నీ, జైలు గదులను పరిశీలించి జైలు సిబ్బందికి పలు సూచలను ఇచ్చారు. ఉన్నత న్యాయ సేవ అధికార సంస్థ ఏర్పాటు చేసిన మెరుగైన ఉచిత న్యాయ సేవలను సద్వినియోగం చేసుకోవాలని కర్నూల్ జిల్లా న్యాయ సేవధికారసంస్థ కార్యదర్శి బి.లీలా వెంకట శేషాద్రి ఈ సందరరేగా అన్నారు. ఈ కార్యక్రమంలో జైల్ సూపరింటెండెంట్ కే.ఏ రఘునాథ్ రెడ్డి, డాక్టర్ ఎం బాలచంద్ర రెడ్డీ, జైల్ అధికారులు, జైల్ సిబ్బంది, తదితరులు పాల్గొన్నారు.

Editer :M Mahesh Babu, Sai Aishwaryam Apartment,Near Bharatha Matha Temple B block,Flat no 105, Tekke,Nandyal- (Dist)AP Pin.code:518501 Cell No: 9849499960 9059696959